18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 18 ఫిబ్రవరి 2025 పేజీలు : 15


## వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టండి



**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) వేసవి కాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ఆమనగల్లు, మండలమిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండాకాలంలో ఎక్కడ తాగునీటి సమస్య ఉత్పన్నం కావద్దని, అందుకోసం ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు సమావేశంలో మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఫ్లెక్సీలను చించొచ్చు...
# కానీ ప్రజల గుండెల నుండి వేరు చేయలేరు...

▶▶ బిఎంసి కమిషనర్ సరస్వతికి విజ్ఞప్తి.... బిఆర్ఎస్ నాయకులు ▶▶ మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 17): కె సి ఆర్ ఫ్లెక్సీలను చించొచ్చు కానీ ఆయనను ప్రజల హృదయాలనుండి వేరు చేయలేరని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ చందన చెరువు సమీపంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా మొక్కలు నాటి మాజీ ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో

## కారణజన్ముడు కేసీఆర్

**– కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17): కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపా. ధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కల్వకుర్తి ఇంచార్జ్ గూడూరు లక్ష్మి నర్సింహ్మారెడ్డి, మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,, కర్కల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్, మక్త మా.దారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచన సాయిలు, వివిధ గ్రామాల బిఆర్ ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీ ఆర్ పుట్టినరోజు కేక్‌ను కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. మిగతా 2లో

### అనుకున్న లక్ష్యం చేరుకోడానికి
# కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి

▶▶ జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు ▶▶ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ▶▶ విద్య, భోజనం, వసతుల విషయంలో విద్యార్థులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ ▶▶ మరమ్మత్తుల కోసం అవసరమయ్యే నిధుల వివరాల ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించిన కలెక్టర్ ▶▶ మెనూ ప్రకారం వంట విద్యార్థులకు వండుతున్నారా లేదా అని పరిశీలించిన కలెక్టర్ గౌతం పొట్రు




పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) : అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విద్యార్థులు ఏర్పరచుకున్న లక్ష్యాలను సునాయాసంగా చేరుకుంటారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు అన్నారు. సోమవారం మేడ్చల్ పురపాల సంఘం పరిధిలోని నాల్గవ వార్డులో గల తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. మిగతా 3లో

## కెసిఆర్‌కు బర్త్ డే విషెస్ తెలిపిన శుభప్రద్ పటేల్



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17):తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే సిఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఎర్రవల్లి లో వ్యవసాయ క్షేత్రం రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు ఆచరణాలు పాటిస్తూ
# సమాజ సేవకు తోడ్పాటు అందించాలి



**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**
**- కలెక్టరేట్లో ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 17):సంత్ సేవాలాల్ మహారాజ్ ఇచ్చిన బోధనలు, ఆచరణలను పాటిస్తూ సమాజ సేవకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మిగతా 3లో

# కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో రైతులకు నాణ్యమైన విద్యుత్తు

## – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17):విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా వ్యవసాయరంగానికి మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వేసవి ఎండల నేపథ్యంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం మద్దెలకుంట తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సోమవారం ఆపనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా అవసరమైన చోట అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు , విద్యుత్ లైన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో రాజకీయాలకు చోటు లేకుండా ప్రజలంతా పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిచ్చ నాయక్, విట్టలయ్యగౌడ్, బాలరాజ్, జనార్దన్ గౌడ్, పారేశ, రామచంద్రయ్య, భాస్కర్ శ్రీను నాయక్, కస్నా నాయక్, షాబుద్దీన్ భాస్కర్ రాములు, వాల్యా నాయక్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్. 71వ జన్మదిన వేడుకలు

## బడంగ్పేట్ కార్పొరేషన్ వివిధ డివిజన్లో కెసిఆర్ జన్మదినోత్సవాలు







బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 17):తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు రాష్ట్ర పితామహుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఎన్నో అష్ట కష్టాలను తట్టుకునే నిలబడి యావత్తు రాష్ట్ర ప్రజలను అందరినీ ఏకం చేసి రాష్ట్ర సాధనలో ముందుండి నడిపిన తెలంగాణ రాష్ట్రం సాధించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్ మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో బడంగ్ పేట పాత గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినా పురస్కరించుకొని కేక్ కట్ చేసి మొక్కలు నాటడం, నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా 14వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జెనీగా భారతమ్మ కొమరయ్య యాదవ్ కుమారుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కేసీఆర్ 71వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ డివిజన్లోని కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకటాపూర్ మల్లాపూర్ పలు కాలనీలలో కేక్ కట్ చేసి ఆయనకుశుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలు పాఠశాలల్లో విద్యార్థులకు పండ్లు కేకులు అందజేశారు. కార్పొరేషన్ అధ్యక్షుడు పలువురు నేతలతో కలిసి బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతికి ఫ్లెక్సీలను చించోచ్చరు ఇలాంటి మళ్లీ రిపీట్ కావద్దని హెచ్చరించారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి ఇంకోసారి ఇలా జరగకుండా చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మాజీ కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, ముత్యాల కృష్ణ, తిమ్మని గిరీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంతోష్ కుమార్, గట్టు మైపాల్, గౌరీ సాయి కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట ఉండి కీలక పాత్ర పోషించిన జెనీగా కొమరయ్య, కుమారుడు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జెనిగా శ్రీనివాస్ యాదవ్, కుక్కల బిక్షపతి ముదిరాజ్, కుంటా మైపాల్ రెడ్డి, సిహెచ్ భాస్కర్, చందా, మహేందర్ సాగర్, సురేష్ యాదవ్, ఆదినారాయణ కుమార్ సాగర్, బచ్చి వినోద్, సాయి, కిషోర్, తేజ, మహేష్, నరసింహ, విష్ణు, పారిశుద్ధ కార్మికులు కాలనివాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు కేసీఆర్

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం జరిగిన కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపకర్త జోగినపల్లి సంతోష్ పిలుపుమేరకు ఏర్పాటు చేసిన వృక్షార్చన కార్యక్రమంలో మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని టపాసులు కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ కారణజన్ముడని, తెలంగాణను అతి తక్కువ సమయంలో అభివృద్ధిపదం వైపు పరుగులు పెట్టించాడన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని, తెలంగాణ ప్రజానీకానికి కేసిఆర్ ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. వాతావరణంలో సమతుల్యతను కాపాడడంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న జోగినపల్లి సంతోష్, నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మీనర్సింహ్మారెడ్డికి వారు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ, వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీటీసీలు బొప్పిడి గోపాల్, గోపాల్ నాయక్, తులసిరామ్ నాయక్, పాండు నాయక్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లాయక్ అలీ , గంప శ్రీనివాస్, మంగళపల్లి నర్సింహ్మా, గురిగళ్ల రామచంద్రయ్య, చేగూరి మహేష్, క్యామ వెంకటేష్, కేశని మహేష్, అమృతం పాండు, కంబాల అంజి, నాగార్జున్, కొప్పు కృష్ణ, సిద్దిగారి వెంకటేష్,, గూడెపు మహేష్, సిద్దిగారి దాసు, గురిగళ్ల కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఫ్లెక్సీలను చించొచ్చు...
## కానీ ప్రజల గుండెల నుండి వేరు చేయలేరు...

**మొదటిపేజీ తరువాయి...** ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి భగవంతుడు నిండు నూరేళ్లు ప్రసాదించాలని మళ్లీ రాజ్యాధికారంలోకి రావాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. 14సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి 10 సంవత్సరాల సుదీర్ఘ పరిపాలన ప్రజలకు అందించి తెలంగాణలో అన్ని రంగాలలో ఒక తాటిపైకి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని ఇదే అక్షర సత్యాన్ని తెలిపారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కేసీఆర్ ఫోటో చూస్తేనే ప్రభుత్వానికి భయం ఎక్కుతుందని అందుకే కేసిఆర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించి వేస్తున్నారని కానీ ఫ్లెక్సీలను చించి వేయవచ్చు కానీ ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరని గుర్తుపెట్టుకోవాలని సబితా ఇంద్రారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూమేష్ గౌడ్, దిప్ లాల్ చోహన్ ఆర్కాల భూపాల్ రెడ్డి, శీను నాయక్, విజయలక్ష్మి, బి ఎం సి అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కార్యకర్తలు అభిమానులు యువకులు కాలనీవాసులు మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ బహిరంగసభకు ప్రజలు, పార్టీ శ్రేణులంతా తరలిరావాలి

### – బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17): ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలను చైతన్యం చేసేందుకు ఈనెల 18న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు మాడ్గుల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11గంటలకు ఆమనగల్లు పట్టణ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటచేస్తున్న ఈ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏమిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేస్తామని అరకొర రైతురుణమాఫీతో రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకున్నట్లు ఆరోపించారు. అదేవిధంగా పెన్షన్లను 4వేలకు పెంచుతామని, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా తులం బంగారం ఇస్తామని, విద్యార్థీనీలకు ఉచితంగా స్కూటిని ఇస్తామని, మహిళలకు నెలకు 2500 రూపాయల నగదు చెల్లిస్తామని ఆచరణకు నోచుకోని హామిలిచ్చిన కాంగ్రెస్ సర్కార్ రైతుభరోసా ద్వారా ఎకరాకు ఇస్తామన్న 15వేల రూపాయలకు బదులు 12వేలకు కుదించినట్లు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్న బహిరంగసభకు మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఏమిరెడ్డి కోరారు. ఈ సమావేశంలో మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నేతలు భట్టు ధర్మారెడ్డి, గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి, సత్తూరి వెంకటయ్యగౌడ్, బిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి పబ్బు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చౌదరీగూడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





జిలేడు– చౌదర్ గూడెం. మేజర్ న్యూస్ (పిబ్రవారి. 17): మండల కేంద్రము లో బి ఆర్ ఎస్. నాయకులు పెద్ద ఎత్తున హ జరు అయ్ నారు. అనంతరము మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్ వేడుకలు జరిపారు కేకును కట్ చేశారు స్థానిక మాణిక్ ప్రభు దేవాలయములో పూజలు నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు సాయదు హఫిష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కె సి ఆర్ రాష్ట్రములో ఏ నో అభి వృద్ధి చేశాడని ఆయన అన్నారు. అనంతరము మాజీ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ పడకంటి వెంకటేష్ మాట్లాడుతూ కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్ర ఎంతొ అభి వృద్ధి చేశారని ఎన్యో సంక్షేమ పథకాలు తెచ్చి బీద కుటుంబ సభ్యులకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగింది ఇంకా ఎన్నొ సంక్షేమ పథకాలు అమలు చేశరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జబ్బార్. ఎక్స్ జెడ్ పి టి సి రాములు. ఇంద్ర నగర్ జబ్బార్. అక్రమ్. అజ్మ రీ. శివరజు ఎక్స్ ఎంపి టీ సి రాములు. బీ నర్సింహులు ధీమా గణేశ్. ప్రమోద్ రావు. బాబురావు. ఆయా గ్రామాల నాయకులు పలుగొన్నారు.

## గుడితాండలో ఉచిత పశువైద్య శిబిరం విజయవంతం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17): మాడ్గుల మండలం గుడితాండలో సోమవారం మాడ్గుల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పశుసంతతికి సంబంధించిన గర్భకోశ, పిండాభివృద్ధి తదితర వ్యాధులకు డాక్టర్ శ్రీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పాడి రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, నాయకులు, పాడిరైతులు మధునాయక్, లక్ష్మణ్‌నాయక్, రేఖ్యానాయక్, రవినాయక్, సక్రునాయక్, సాగర్‌నాయక్, ఎస్‌బిఐ ఉద్యోగి రాజునాయక్ , పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు ఆచరణాలు పాటిస్తూ

# సమాజ సేవకు తోడ్పాటు అందించాలి

మొదటిపేజీ తరువాయి...

సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... సమాజంలో సంచార జాతులుగా ఉండే బంజారాలను చైతన్యపరచడంలో కీలక పాత్ర పోషించారన్నారు. సంత్ సేవాలాల్ జంతు బలి నిషేధాన్ని ప్రచారం చేసిన గొప్ప అహింసా వాదని తెలిపారు. గోవు యొక్క ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడే దిశగా కృషి చేసిన మహానీయుడని ఆయన కొనియాడారు. అనంతపూర్ జిల్లా, గుత్తి మండలంలో జన్మించిన సేవాలాల్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర



.సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్,అదనపు కలెక్టర్లు,తదితరులు.

ప్రాంతాల్లో పర్యటించి బంజారాల ఎదుగుదలకు ఎంతగానో కృషిచేసి బంజారాల ఆరాధ్య దైవంగా కీర్తించబడుతున్నారని కలెక్టర్ అన్నారు. కుల, మతాలకు అతీతంగా పనిచేసిన వ్యక్తిగా అదేవిధంగా మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా జంతుబలి నిషేధం కోసం కృషి చేసిన అహింసవాది అని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా హిందూ ధర్మాన్ని కాపాడుకునే దిశగా అడుగులు వేసిన మహోన్నత వ్యక్తి సంత్ సేవాలాల్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిఎండబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాస్, లీడ్ బ్యాక్ మేనేజర్ యాదగిరి,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అనుకున్న లక్ష్యం చేరుకోడానికి

# కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండి

మొదటిపేజీ తరువాయి...



పాఠశాలలో పనుల మరమ్మత్తుల కోసం అవసరమయ్యే నిధుల వివరాల ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచిస్తున్న జిల్లా కలెక్టర్



విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి పదవ తరగతి మొదటి మెట్టు అని, పరిస్థితులు ఎలా ఉన్నప్పటికి కష్టపడి చదువుకోవాలని, చదువే మంచి భవిష్యత్తును అందిస్తుందని విద్యార్థినులకు సూచించారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పర్చుకుని ఆ దిశగా ముందుకు వెళ్లాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు విద్యార్థులకు తెలిపారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థినితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు విద్యకై అవసరమైన సలహాలను కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. సిలబస్ పూరైందా...?,రివిజన్ ఎలా జరుగుతుందని...?, స్కూల్లో వసతులు ఏలా ఉన్నాయి...?, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనశాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా..? అని అడిగి తెలుసుకుని మెనూ చార్టును పరిశీలించారు. ఈ రోజు మెనులో ఏమి వండారని అడిగి అక్కడే వంట చేస్తున్న వంటలను పరిశీలించారు. స్కూలు, కళాశాల కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏ ఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్కూల్ ప్రిన్సిపల్ లలిత, జోనల్ ఆఫీసర్ రజితలను స్కూలులో ఉన్న మేజర్, మైనర్ రిపేర్లకు నిధులు కేటాయించాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ ఆ పనులకు సంబంధించి వివరాలను తెలుసుకుని, పరిశీలించి కొత్త డ్రైనేజీ పైప్ లైన్, కూలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం, వసతి గృహం, స్కూలులోని ఫ్యాన్లు, లైట్లు, విద్యుత్ సరఫరా వైరింగ్ వంటి విద్యుత్ మరమ్మత్తులు, టాయిలెట్ల రిపేర్లు, దోమల నివారణకు మెషిన్, ఫ్లోరింగ్ వంటి పనులకు అయ్యే ఖర్చుల అంచానాల ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను పెంచాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ తహసీల్దార్ శైలజ, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు



మొక్కలు నాటుతున్న తాజా మాజీ సర్పంచ్ జాం రవి తదితరులు

శామీర్ పేట మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మూడు చింతలపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి కెసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మొక్కలు నాటి కెసిఆర్ జిందాబాద్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు జి. మల్లేష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్లు జాం రవి, సింగం ఆంజనేయులు, గోపి, మాజీ ఎంపిటిసి నాగరాజు, సొసైటీ డైరెక్టర్లు బావ్ సింగ్, నర్సింలు గౌడ్, కొండా బిక్షపతి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శులు సతీష్ రెడ్డి, అనిల్ రెడ్డి, నాయకులు జి. దత్తు గౌడ్, మురళి గౌడ్, సురేష్ గౌడ్, గౌటే గోపాల్, శ్రీనివాస్ చారి, భూమేష్ గౌడ్, రాములు నాయక్, నందు గౌడ్, నరసింహులు, తూమ్ శ్రీశైలం, తదితర బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



కీసర మేజర్న్యూస్ (ఫిబ్రవరి 17): మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని కీసర మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఘట్కేసర్ మండలంలోని సుధీర్ రెడ్డి నివాసానికి పార్టీ నేతలు, అభిమానులతో తరలివెళ్లిన పర్వత్ రెడ్డి శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు చీర వినోద్, నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బండారు మల్లేష్ యాదవ్ పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



సుధీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలు యాదవ్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 17): మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఆయన నివాసంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై, కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, పొన్నాల్ మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కంఠం కృష్ణారెడ్డి



సుధీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి

శామీర్పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): :మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, సోమవారం అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో కేక్ కట్ చేయించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిలి జైపాల్ రెడ్డి, శామీర్పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ గౌడ్, సీనియర్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, వంగ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మూడు చింతలపలి ఎంపీడీవోగా

## ఎల్. గీతారెడ్డి బాధ్యతలు స్వీకరణ



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): మూడు చింతలపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గా ఎల్. గీతారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈ పదవిలో కొనసాగిన వత్సల దేవి రిటైర్మెంట్ పొందిన నేపథ్యంలో, గతంలో ఘట్కేసర్ ఎంపీడీవోగా సేవలు అందించిన ఎల్. గీతారెడ్డి కొత్త ఎంపీడీవోగా నియమితులయ్యారు. అధికారికంగా బాధ్యతలు చేపట్టిన ఆమె, మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

# ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణను సాధించిన నేత కేసీఆర్

**▶▶ ఎస్.బి.పల్లిలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు ▶▶ పార్టీ శ్రేణులతో కలిసి కేక్‌కట్‌చేసి ప్రజలకు పంపిణీ చేసిన బిఆర్ఎస్ సీనియర్‌నేత ఎమ్మె సత్యనారాయణ**



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17): తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రత్యేకరాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకులు తెలంగాణ తొలిముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని కొత్తూర్ మండల బిఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ అన్నారు.కేసీఆర్ సారధ్యంలోని పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సబ్బండ వర్గాల సంక్షేమానికి గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని వందలాది సంక్షేమ పథకాలు అమలుచేసి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపారని ఆయన గుర్తుచేశారు. కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లిలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు కుమ్మరిగూడం పాండు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేసి ప్రజలకు పంపిణీగావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అసమర్ధ పాలనతో విసుగుచెందిన ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ సారధ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. రాబోవు స్థానిక ఎన్నికలు మొదలు, తదనంతరం జరిగే ప్రతి ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ అభ్యర్ధులకే ప్రజలు పట్టంగట్టడం ఖాయమని సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కడాల శ్రీశైలం, నాయకులు ఎం.ఐ నర్సింహ్మా, అంబటి కృష్ణ, ఎమ్మె అజయ్, తిరుపతయ్య, బుడగు ఆంజనేయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్

**– నర్సప్పగూడ బిఆర్ఎస్ సీనియర్‌నేత కొంగర యాదగిరి**



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు జరిగిన మలిదశ ఉద్యమంలో ప్రాణాలను ఫణంగా పెట్టి స్వరాష్ట్రం సాధించిన ధీశాలి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని నర్సప్పగూడ బిఆర్ఎస్ సీనియర్‌నేత కొంగర యాదగిరి అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపిన తెలంగాణ బాపుగా ఆయన ప్రజల్లో కీర్తించబడ్డట్లు యాదగిరి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం నందిగామ మండలం నర్సప్పగూడ మండల పరిషత్ ప్రాథమిక



పాఠశాలలో కొంగర యాదగిరి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, పరిపాలనలో అపార అనుభవం కలిగిన కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమానికి వందలాది పథకాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.రాబోవు రోజుల్లో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో ప్రజలంతా అసమర్ధ పాలకులకు గుణపాఠం చెప్పి కేసీఆర్ సారధ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికి తిరిగి అధికారం కట్టబెట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం ఛేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెలలో నిలిచిన నాయకుడు కేసీఆర్

**జల్‌పల్లిలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు**





జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): తెలంగాణ రాష్ట్రంలో చెరగని ముద్ర వేసుకొని, ప్రజల గుం డెలలో నిలిచిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంచి, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి, ప్రజల కోసం ప్రత్యేక తెలంగాణను సాధించిన గొప్ప నాయకుడు కేసిఆర్ అని తెలిపారు. తెలంగాణ ప్రజల అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కిందని గుర్తు చేశారు. గత కేసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అనేక పథకాలు అందించి అభివృద్ధి పదంలో ముందుకు సాగిస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పథకాల పేరుతో మోసపోతు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, మరల కేసిఆర్ ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు షర్ఫుద్దీన్ హమేద్, యంజాల జనార్ధన్, మాజీ కోఆప్షన్ సభ్యులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు పల్లపు శంకర్, షేక్ అఫ్జల్, నాయకులు యంజాల అర్జున్, ఆరిఫ్ అలీ, కరీం, అజీమ్, ఫైసల్, సలీం, సయ్యద్ హుస్సేన్, ముగ్దూం పటేల్, సత్తిరెడ్డి, వినయ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నాగేష్ ముదిరాజ్, జావిద్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజేఎంసీ విద్యానగర్ సెక్షన్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరిన కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) :బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విద్యానగర్ సెక్షన్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరారు. సోమవారం పులపల్లి కృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ లతో కలిసి కాలనీవాసులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం కృష్ణారెడ్డి, ప్రేమ్ కుమార్, భోగాల శ్రీనివాసులు మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తన దృష్టికి తేవాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మదర్ పెద్ద రాము, శ్రీను, హేమ్రాజ్ రామకృష్ణ కిషోర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు...



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): తెలంగాణ జాతిపిత, తెలంగాణ ఉద్యమాన్ని ముందు వేసి తెలంగాణ సాధించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్ నాయకులు వీరమళ్ల అజయ్‌గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# 24గంటల కరెంట్ ఇవ్వాలి

**విద్యుత్ సరఫరాలో ప్రభుత్వం నిర్లక్ష్యం –మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్**



చేవెళ్ల మండలంలోని ప్రతి గ్రామంలో కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, రోజుకు 5 లేదా 6గంటల సరఫరా నిలిచిపోతుందని బీఆర్ఎస్ నాయకులు సోమవారం చేవెళ్ల విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడించి ఏఈ రాజేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్ మాట్లాడుతూ.... కరెంట్ సరఫరాలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, 24గంటల కరెంట్ ఇస్తామని చెప్పి కోతలు విధించడం ఎంతవరకు సమంజసమన్నారు. రైతులకు, ఇంటి వినియోగదారులకు 24గంటల కరెంట్ ఇచ్చే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, మాజీ డైరెక్టర్లు అబ్దుల్ గని, క్రిష్ణ,వెంకటేష్‌ముదిరాజ్, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, బీఆర్ఎస్వీ నియోజకవర్గం అధ్యక్షులు అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు ఎన్ను జంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఊరడి నర్సింలు, భానుతేజ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు జైపాల్‌రెడ్డి, మహేందర్, విఘ్నేశ్‌గౌడ్, శంకరయ్య, శేరి రాజు, మాధవ్‌రెడ్డి, దండు సత్తి, శేఖర్ తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని జాతీయ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లవారు జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను ఛిబ్ , రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లు అన్నారు.సోమవారం మండలంలోని ఘట్టుపల్లి గ్రామంలో సోనియమ్మ కుటీరం శిక్షణ తరగతులను రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ శిక్షణ శిభిరానికి 2 వ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ శిక్షణ శిభిరంలో రాష్ట్రంలో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని ఛలో పంచాయతీ వార్డు 2025- నా ఓటు - నా భాద్యత అంటూ బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కె.ఎల్‌ఆర్ ,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , టీపీసీసీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిభిరంను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్**



కందుకూరు, మేజర్‌న్యూ (ఫిబ్రవరి 17):ఉచిత పశువైద్య శిభిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ తెలిపారు. మండంలోని బాచుపల్లిలో సోమవారం ఉచిత పశువైద్య, గర్భకోశ వ్యాధి చికిత్స శిభిరాన్ని నిర్వహించారు. వైశువైద్య అధికారి డాక్టర్ రేవతి 56 పశువులకు చికిత్స అందించడంతో పాటు, 36 పశువులకు గర్భకోశ నివారణ చికిత్సలు అందించారు. శిభిరంలో పశువులకు సలహాలు, సూచనలు అందించి, పాలదిగుబడి, నట్టల నివారణ మందుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు ఇటమోని యాదయ్య యాదవ్, ప్రశాంత్,గణేష్, జంగయ్య, వైద్య సిబ్బంది మాధవి, అప్సర్, ఆసీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి



వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః ప్రతి వినతికి ప్రాధాన్యతనిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి 77 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని, వెంటనే పరిష్కారం అందించాలనీ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కార వివరాలను ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజా సమస్యలను నిరంతరం పరిష్కరించాలనీ అధికారులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు.



## నేటి నుంచి నక్షా సర్వే ప్రారంభం

● కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



నక్షా సర్వే కోసం వేసిన మార్కింగ్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, ఫిబ్రవరి 17 (మేజర్‌న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన నక్షా పైలెట్ సర్వేను కొడంగల్ మున్సిపాలిటీలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్లు తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ తెలిపారు. నక్షా సర్వేకు సంబంధించి సోమవారం మున్సిపాలిటీ పరిధిలో 20 పాయింట్‌ల దగ్గర సర్వే ఆఫ్ ఇండియా అధికారుల ఆధ్వర్యంలో మార్కింగ్ వేసినట్లు తెలిపారు. వ్యవసాయ సాగు భూముల తరహాలోనే మున్సిపాలిటీల్లో పక్కాగా సర్వే చేసి నక్షా రూపోందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇళ్లు, ఖాళీ స్థలాలు, పట్టా భూములు, ప్రభుత్వ స్థలాల సర్వే చేసి హద్దులు, విస్తీర్ణాన్ని డిజిటల్ పద్దతిలో రూపోందించడం జరుగుతుందన్నారు. సర్వే కోసం ఇప్పటికే కొడంగల్‌కు ప్రత్యేక హెలిక్యాప్టర్ వచ్చినట్లు తెలిపారు.



నక్షా సర్వే కోసం కొడంగల్‌కు వచ్చిన హెలిక్యాప్టర్

# ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు.....



మాజీ మేయర్ జక్కా ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.



రక్తదానం చేస్తున్న యువ నాయకులు.

మేడిపల్లి, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 17)ఃభారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు జంట కార్పొరేషన్ల పరిధిలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలలో పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నగర పరిధిలోని వివిధ డివిజన్లలో వృక్షార్చనలో భాగంగా మొక్కలు నాటడం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేయడం మొదలైన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అరవై ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన మహానేత కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాదవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, బాలరాజు, యాసరం శ్రీనివాస్, పింగళి జోగిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళలు, యువత, అనుబంధ సంఘాలు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గోన్నారు.



కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న నేతలు.



# మహిళా విద్యార్థుల కోసం నాణ్యమైన విద్య

● అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆకస్మిక తనిఖీ





శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మహిళా విద్యార్థులు ఉత్తమ విద్యను పొందుతూ, ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. సోమవారం ఆమె శామీర్‌పేట్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పీజీ కళాశాల (జగద్గిరిగుట్ట మహిళా కళాశాల)లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అధ్యయన పరిస్థితులు, మౌళిక వసతులు, భోజన నాణ్యతపై సమీక్ష నిర్వహించిన ఆమె, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి లక్ష్యాలు, చదువుపై ఆసక్తిని తెలుసుకున్నారు. అదనంగా, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు అందుబాటులో ఉన్నాయా మెను ప్రకారం భోజనం అందుతున్నదా? వంటశాల, స్టోర్‌రూమ్ నిర్వహణ ఎలా ఉంది వంటి అంశాలను పరిశీలించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ ఇష్రత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వ విద్యా అవకాశాలను సమర్థంగా వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని సూచించారు.

# తెలంగాణ జాతి ఖ్యాతిని పెంచిన కేసీఆర్.....

● బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అనిల్

● కోటపల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కెసిఆర్ బర్త్డే సందర్భంగా కోటిపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

కోటపల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఎన్నో ఆమరణ దీక్షలు చేపట్టి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు హీరోగా మారి తెలంగాణ జాతి ఖ్యాతిని పెంచిన మహా మేధావి మాజీ సీఎం కేసీఆర్ అని కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనిల్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన 71వ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ జాతికి కేసీఆర్ ఒక హీరో అని కొనియాడారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు ఆయనకు మీడియా లేదు, మద్దతు లేదని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారని, చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. కార్యకర్తలు అధైర్యానికి గురి కావద్దని త్వరలో బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు ఎంత ఇబ్బంది ఎదుర్కొంటున్నారో అందరం చూస్తున్నామని అన్నారు. ఎన్నికల లో ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయి కాలయాపన చేస్తూ రైతులను ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. త్వరలో ప్రారంభమయ్యే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచులే గెలుపొందాలని అందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేశం, బంటారం పిఎసిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, నాయకులు,మాజీ సర్పంచులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు పండ్లు పంపిణీ

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధించడంతో పాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి, జాతిపిత కేసీఆర్ అని ఆయన అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయన చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాలు కేసీఆర్ హయంలోనే లబ్ధి పొందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి బహదూర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్‌లు జంబుల కిషన్ రెడ్డి, ఎండీ జానీపాష, మండల నాయకులు మొగిలి వెంక టేష్, రావుల శంకర్, అమరేందర్ రెడ్డి, మహేందర్ యాదవ్, చిందం జంగయ్య, పున్నం రాము, బొట్టు ప్రవీణ్, ఆవుల ప్రశాంత్ యాదవ్, నాయకులు అమర్, నిఖిల్ గౌడ్, బైకని మహేందర్, జల్దీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి పూర్వ విద్యార్థుల చేయూత



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) : స్నేహితులు అంటే అవసరానికే కాదు కష్టాల్లో ఉన్న ఆదుకునేవారే నిజమైన స్నేహితులని నిరూపించారు. 1988-1989 బ్యాచ్‌కి చెందిన పదవ తరగతికి చెందిన పూర్వ స్నేహితులు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1988-1989 లో పదవ తరగతి చదివిన తోటి స్నేహితుడు పి రమేష్ అనారోగ్యంతో , ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న స్నేహితులు దీంతో ఆపదలో ఉన్న తమ స్నేహితునికి అండగా నిలవాలని తోటి స్నేహితులు తమకు తోచిన సాయంగా రూ. 35 వేలు నగదును సోమవారం కుంట్లూరులోని తన నివాసానికి వెళ్లి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి రాజు, కృష్ణ, శ్రీనివాస్ చారి, యునుస్, విఠల్ రెడ్డి, మనెమ్మ, అనిత తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల జేఏసీ అధ్యక్షులుగా వి.సురేందర్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 17): పంచాయతీ కార్యదర్శుల జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కందుకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి వి.సురేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ గౌడ్ (బాచుపల్లి),ఆర్.ఉమాదేవి ( కొత్తగూడ),కోశాధికారి కె.మహేష్ బాబు (బైరాగిగూడ), ప్రధానకార్యదర్శి పి.శ్రీను ( చిప్పలపల్లి),ప్రచార కార్యదర్శి జి.రాఘవేందర్ గౌడ్ (మురళినగర్),ఆర్.సురేందర్ (బేగరికంచ), సలహాదారు కె.శ్రీహరి గౌడ్ (దెబ్బడగూడ), మీడియా కన్వీనర్ టి.జీ సెల్వమణి( బేగంపేట్),ఈసీ సభ్యులను ఎన్నుకున్నారు. ఎంపీడీవో సరిత, ఎంపీవో గీతలు పాల్గొని నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిజేఎంసిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు




గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజ్ అన్నారు. సోమవారం కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కార్పొరేషన్ పరిధిలో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు. అందులో భాగంగా కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేక్ ను కట్ చేశారు. అనంతరం కస్తూర్బా ట్రస్ట్ ఆశ్రమంలో అనాధలకు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత తలసేమియా బాధితుల కోసం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రావులకోల్ల నాగరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, పేదల పెన్నిధిగా నిరంతర శ్రామికుడిగా కెసిఆర్ ఒక చరిత్రను సృష్టించారన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారని గుర్తు చేశారు. కేసీఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ పార్టీని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, వారు పిలుపునిచ్చారు. కేసీఆర్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రవికుమార్, సాయి, చంద్రరావు, పెంటయ్య యాదవ్, ఇస్మాయిల్, కీర్తి, కాంత్, మహేష్, పెంటయ్య, శాంతి నాయక్, సందీప్, మల్లీశ్వరి, వినోద్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలోయువ క్రాంతి బూనియాది శిక్షణ తరగతులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17): మండలంలోని ఘట్టుపల్లి గ్రామం కేసీఆర్ రిసార్ట్‌లో తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువ క్రాంతి బూనియాది శిక్షణ తరగతులు అటాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలు మూడు రోజులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు వివిధ శాఖ మంత్రులు పాల్గొనే అవకాశం కూడా ఉంది. ఆదివారం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరై నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర కమిటీకి నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ , రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, యూత్ నియోజకవర్గ అధ్యక్షులు సుభాన్ యాదవ్ , మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గొల్లూరి, లెజెండరీ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ సేవలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 17) : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీతా మిడోస్లో నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం పదో వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి దేవాది దేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి శోభా ఆనంద్ రెడ్డి , బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఇతర మాజీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సబితా ఇంద్రారెడ్డి అభిమానులు కాలనీవాసులు మహిళలు వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రైతు ధర్నాను విజయవంతం చేయండి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) రైతులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమై మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి కోరారు. సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొనే ధర్నా సభాస్థలి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాఫీని కొందరికే పరిమితం చేసిందని ఆయన విమర్శించారు. రైతులతో పాటు అన్ని వర్గాలను మోసం చేసిన ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు నిర్వహిస్తున్న రైతు ధర్నాలో రైతులతో పాటు, బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసన తెలుపాలని ఆయన పిలుపునిచ్చారు. కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యం మార్కెట్ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్ నాయకులు సయ్యద్ ఖలీల్ నిరంజన్ గౌడ్ గుమ్మకొండ రాజు, కమటం వెంకటయ్య, సైదులు గౌడ్, అబ్బు, శివ, సతీష్, కొమ్ము ప్రసాద్, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### శివరామకృష్ణ దేవతామూర్తుల యంత్ర ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవంలో

## పాల్గొన్న రాజేంద్రనగర్ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కిస్మత్పూర్ లో శివరామకృష్ణ దేవతామూర్తుల యాత్ర ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కిస్మత్పూర్ లో నిర్వహించిన ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీస్సులను పొందారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంక్షించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లను చేశారని, ఈ మేరకు సంతృప్తి వ్యక్తం చేశారు. హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమంలో తాను భాగస్వామి కావడం ఆనందాన్ని ఇచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కిస్మత్పూర్ గ్రామ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్వహణకు సహకరించాలి



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) : మండలంలోని ఆరుట్ల గ్రామంలో చేపట్టబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్వహణకు సహకరించాలని గ్రామానికి చెందిన కంబాలపల్లి భాస్కర్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ప్రైవేట్‌గా దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉండాలనే సంకల్పంతో విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి ఆరుట్ల గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు. దీంట్లో భాగంగా ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు సంవత్సరానికి వెయ్యి రూపాయల చొప్పున పాఠశాలకు అందించాలని చెప్పడంతో, భాస్కర్ రూ. 2వేలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జగదీశ్వరీ కి అందించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఒక క్రమశిక్షణతో కూడిన విద్యను బోధన జరుగుతుందని, కావునా విద్యార్థుల తల్లిదండ్రులు సంవత్సరానికి రూ. 1000 చొప్పున పాఠశాలకు చెల్లించి, పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు బడ్డు విజయ్, మనోహర, పారిజాత, సంధ్య, రమ తదితరులు ఉన్నారు.

# ఉమేష్ హత్య కేసులో ఐదుగురు అరెస్ట్

● హత్య వివరాలను వెల్లడించిన డీసీపీ నంద్యాల కోటిరెడ్డి ● హత్య జరిగిన 12 గంటల్లోనే నిందితులను పట్టుకున్న మేడ్చల్ పోలీసులు


హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ నంద్యాల కోటిరెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) :రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేడ్చల్ 44వ జాతీయ రహదారిపై ఉమేష్ అనే వ్యక్తిని హత్య చేసి పరారైన నిందితులను మేడ్చల్ పోలీసులు 12 గంటలలోపు అరెస్ట్ చేసినట్లు మేడ్చల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేడ్చల్ 44వ జాతీయ రహదారిపై గుగులోతు ఉమేష్ అనే వ్యక్తిని ఇద్దరు కత్తులతో పొడిచి హత్య చేసినప్పటికీ ఈ హత్యలో మొత్తం ఐదు గురు పాల్గొన్నారన్నారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమారము పేట్‌కు చెందిన గుగులోతు ఉమేష్ మేడ్చల్ ఆర్టీసీ కాలనీలో తన భార్య పిల్లలతో కలిసి ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటున్నాడు. అయితే తాగుడుకు బానిసైన గుగులోతు ఉమేష్ నిత్యం మద్యం సేవించి కుటుంబ సభ్యులను వేధించేవాడని, అయితే ఆయన వేధింపులను తాళలేక మృతుడి తమ్ముడు రాకేష్ తన చిన్నాన్న కుమారుడు గుగులోతు లక్ష్మణ్, బంధువులు భూక్య నవీన్,


నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న కత్తులు, సెల్ ఫోన్లు

భూక్య సురేష్, భూక్య నరేష్ ల సహకారంతో గుగులోతు ఉమేష్ ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగా కత్తులను తీసుకుని ఆర్టీసీ కాలనీలో నివాసముంటున్న గుగులోతు ఉమేష్ ఇంటికి వెళ్లారు. అప్పటికే మద్యం మత్తులో కుటుంబ సభ్యులను వేధిస్తుండడం చూసి భూక్య నవీన్, సురేష్ మృతుడు గూగులోతు ఉమేష్ ను గట్టిగా పట్టుకోగా గుగులోతు రాకేష్, గుగులోతు లక్ష్మణ్ కత్తులతో పొడిచేందుకు ప్రయత్నం చేయగా మృతుడు ఉమేష్ తప్పించుకుని పారిపోతుండగా వెంటపడి మేడ్చల్ బస్ స్టాండ్ సమీపంలోని 44వ జాతీయ రహదారిపైన మృతుని తమ్ముడు రాకేష్, గుగులోత్ లక్ష్మణ్ లు విచక్షణరహితంగా కత్తులతో పొడవడంతో ఉమేష్ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయడంతో పాటు రెండు మోటార్ సైకిళ్లను, నిందితులు హత్యకు ఉపయోగించిన కత్తులను, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. హత్య జరిగిన 12 గంటల్లో కేసును చేదించిన అడిషనల్ డీసీపీ కే.పురుషోత్తం, ఏసీపీ బి.శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని నారాయణ, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్లు మన్మధ రావు, ఎ.అశోక్, అనిత, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

నిందితుల ఉపయోగించిన ద్విచక్ర వాహనాలు



# ఆరోగ్య కేంద్రాల తనిఖీ

● మెరుగైన వైద్య సేవలపై దృష్టి ● స్వచ్ఛత, నాణ్యత హామీపై ప్రత్యేక దృష్టి ● డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమా గౌరి


ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రికార్డులను తనిఖీ చేస్తున్న.. డాక్టర్ ఉమా గౌరి


జిల్లాలోని షాపూర్ నగర్ ఆరోగ్య కేంద్ర సిబ్బంది తో డిఎం – హెచ్ ఓ ఉమా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరి జిల్లా వ్యాప్తంగా పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, వైద్య సేవల అందుబాటుపై సమీక్ష నిర్వహించారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మల్లాపూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను పరిశీలించిన ఆమె, హాజరు రిజిస్టర్లు, రోగుల రికార్డులు, టీకాల నమోదు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రి అధికారులతో సమావేశమై, కేటాయించిన భూమిలో ఏర్పాట్లు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సమీక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉమా గౌరి మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. సేవల్లో పారదర్శకత, శుభ్రత, సకాలంలో రోగులకు చికిత్స అందించే విధానం కీలకం. ఆరోగ్య కేంద్రాల్లో తగిన సదుపాయాలు,


వైద్య బృందం హాజరు ను తనిఖీ చేస్తున్న డిఎం హెచ్వో

రోగుల రికార్డుల నిర్వహణ మెరుగుపడేలా చర్యలు తీసుకుంటాం అని అన్నారు.కాయకాల్ప జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల అంచనాలో భాగంగా, డాక్టర్ ఉమా గౌరి బాలానగర్, షాపూర్‌నగర్, కుత్బుల్లాపూర్ ఆరోగ్య కేంద్రాలను కూడా సందర్శించారు. జనని శిశు సురక్షా, జనని సురక్ష యోజన, గర్భిణీ సంరక్షణ, టీకాల నమోదు వంటి కీలక ఆరోగ్య కార్యక్రమాల అమలును ఆమె సమీక్షించారు.అలాగే, ప్రతి ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను ప్రాముఖ్యతనిస్తూ, ఆపరేషన్ థియేటర్లు పరిశుభ్రంగా ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శుభ్రత లేకుంటే మంచి ఆరోగ్య సేవలు సాధ్యం కాదు. కచ్చితంగా అన్ని కేంద్రాల్లో పరిశుభ్రతను పాటించాలని ఆమె సూచించారు.

# యాలాల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన జిహెచ్ఎం రమేష్

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః
యాలాల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన జడ్పీహెచ్ఎస్ జుంటుపల్లి ప్రధానోపాధ్యాయుడు రమేష్,అనంతరం మాజీ ఎంఈఓ సుధాకర్ రెడ్డి ఎంపీడీవో పుష్పలీల, ఎంపీఓ గాలి యాదయ్య, సిబ్బంది శాలువతో ఘనంగా సత్కరించి జిహెచ్ఎం రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమేష్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించి నందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా నిత్యం ప్రభుత్వ పాఠశాలను పర్యవేక్షిస్తానాని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు కలసి అభినందనాలు తెలిపారు.



## దోమలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17)ః కెసిఆర్ జన్మదిన వేడుకలు దోమ మండల కేంద్రంలోనీ ఆటో స్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించి నట్లు మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా, పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి శశిధర్ రెడ్డి, మచందర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు మైను, కృష్ణ,పార్టీ యువజన విభాగం నాయకులు శ్రవణ్ కుమార్రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మైనార్టీ విభాగం యూత్ జంగిర్ అఖిల్ పాషా, సోఫియాన్ సుల్మన్, అమిర్,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః మండలం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బానాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు,రాష్ట్ర జాతిపిత,రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సీఎం కేసీఆర్ పుట్టినరోజు వాళ్లకు సంబురమైంది.. వాళ్ల ఇండ్లలో పండుగైంది.. ఆడబిడ్డలకు చీరలు పంచేటి వేడుకైంది.. సామూహిక పెండ్లిళ్లు చేసేటి సంతోషమైంది.. సేవా కార్యక్రమాలుగా,వినూత్న చిత్రపటాలుగా, పచ్చబొట్టుగా అభిమానమైంది.. పాదయాత్రలు చేసేటంతటి కార్యసిద్ధికి కారణమైంది..ఆటలతో శుభాకాంక్షలు చెప్పేటంతటి ఆనందమైంది.. పూజలు, అభిషేకాలు చేసేటంతటి భక్తిగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు ఒక రోజు ముందుగానే ప్రారంభమయ్యాయి. అన్ని వర్గాల ప్రజలు ఆయనకు తమదైన శైలిలో పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్తూ అభిమానాన్ని చాటుకొంటున్నారు.

## మోమిన్‌పేట ఆల్ హెల్ప్ సొసైటీలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17)ః తెలంగాణ సాధకుడు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దబ్బాని వెంకట్ ఆధ్వర్యంలో సోమవారం ఆల్ హెల్ప్ సొసైటీ లోని అనాథ పిల్లల మధ్య మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, మోమిన్ పేట పిఏసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని అన్నారు. భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గోవర్ధన్ రెడ్డి, ప్రభు, మాజీ సర్పంచులు వడ్ల చంద్రయ్య, కాశీనాథ్, శ్రీరాములు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి, మహిపాల్, కృష్ణ, సందీప్, అప్సర్ షరీఫ్, ఖాదర్, మైబలి, కాలేదు, తిరుపతి రెడ్డి, ఎల్లారెడ్డి, రవి నాయక్, షకీల్, ఆల్ హెల్ప్ సొసైటీ నిర్వాహకులు సుందర్, ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ 10 లక్షల విలువైన నకిలీ విత్తనాలు

**● వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17)ః 10 లక్షల విలువైన నకిలీ విత్తనాలు పట్టుబడ్డట్లు జిల్లా ఎస్పి కె. నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎస్పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్,టాస్క్ ఫోర్స్ టీమ్, పెద్దేముల్ పోలీస్ అధికారులు మరియు పెద్దేముల్ వ్యవసాయాధికారి పి.పవన్ ప్రీతం లు పెద్దేముల్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఒక వ్యక్తి నాలుగు ప్లాస్టిక్ సంచులతో అనుమానాస్పదంగా కనిపించగా అతనితో పాటుగా ఉన్న సంచులను పరిశీలించగ వాటిలో ఎలాంటి లేబుల్స్ కాని, లాట్ నెంబర్ గాని, బ్యాచ్ నెంబర్స్ గాని , తయారుచేసిన తేది గాని,గడువు తేది గాని ఎలాంటి సమాచారం లేకుండా పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉన్నాయి మరియు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా పత్తి విత్తనాలు ఉన్నాయి. ఇట్టి విత్తనాలను వ్యవసాయాధికారి పరిశీలించి నకిలీ పత్తి విత్తనాలు అని తెలిపినారు. ఇట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగ అతని పేరు ఉప్పలపాటి వసంత్ రావు నివాసం కోనంకి గ్రామం, మర్టూర్ మండలం , బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్టం అయితే అతను గత 15 సంరత్సరాల నుండి గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా , యాద్గీర్ జిల్లా, కర్ణాటకలో నివాసం ఉంటున్నాడు అని తెలిపినాడు. ఇట్టి సంచుల లోని నకిలీ విత్తనాలను గుర్మిట్కల్ నుండి తీసుకొని వచ్చి రైతులకు అమ్మడానికి పెద్దేముల్ వచ్చానని తెలపడం జరిగింది. పంటల కాలం లో అంటే జూన్ నెలలో ఈ నకిలీ పత్తి విత్తనాలు తెచ్చే అమ్మితే పోలీస్, వ్యవసాయ అధికారుల నిఘా ఎక్కువగా ఉంటుంది అని,అందుకే ప్రభుత్వ అధికారులకు అనుమానం రాకుండా ఎక్కువ లాభాల గురించి ముందుగానే ఇట్టి నకిలీ పత్తి విత్తనాలను తీసుకొని వచ్చి అమాయక రైతులకు ఎక్కువ ధరలకు అమ్ముతు మోసపూరితంగా లాభాలు ఆర్జిస్తాము తెలియజేయడం జరిగింది. మొత్తం 4 నాలుగు సంచులలో సుమారు 2,70,000 రూపాయల విలువ కల్గిన , 150 కేజీల నకిలీ పత్తి విత్తనాలు పంచు ల సమక్షంలో పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం టాస్క్ ఫోర్స్ అధికారులు మరియు పెద్దేముల్ పోలీస్ అధికారులు నిందితుని ప్రస్తుత నివాసం అయిన గాజుర్ కోట్ గ్రామం, గుర్మిట్కల్ తాలూకా , యాద్గీర్ జిల్లా , కర్ణాటక రాష్టం వెళ్ళి సోదాలు నిర్వహించగా అక్కడ సుమారు 7,20,000 లక్షల రూపాయల విలువ కల్గిన 4 క్వింటల్లా నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకోవ డం జరిగింది. అతని దగ్గర ఎలాంటి ప్రభుత్వ పత్రాలు కూడా లేవు. ఇట్టి వ్యక్తి పైన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమో దు చేసి అరెస్టు చేయడం జరుగుతుంది. నకిలీ పత్తి విత్తనాల వ్యాపారం చేస్తుండ గా ఇతనిపైన గతంలో బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలను విక్రయి స్తున్నట్లు గా సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని , రైతులు నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాల ని, ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా టాస్క్ ఫోర్స్ అధికారు లకు గాని డైల్ 100 కు గాని సమాచారం అందించాలని. సమాచారం అందించి న వారి వివరాలను గోప్యంగా ఉంచారు. సీజ్ చేసిన పత్తి విత్తనాల వివరాలు1) నాలుగు ప్లాస్టిక్ సంచులలో సుమారు 2,70,000 రూపాయల విలువ కల్గిన 150 కేజిల నకిలీ విత్తనాలు.2) నిందితుని నివాసం లో సుమారు రూ. 7,20,000 విలువ కల్గిన 400 కేజి ల నకిలీ పత్తి విత్తనాలు.మొత్తం రూ. 9,90,000 విలువ కల్గిన 550 కేజి ల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నారు.



వివరాలు వెల్లడిసుతన్న ఎస్పి కె. నారాయణరెడ్డి

## మహనీయుల కలల సాకారం చేసినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

**● మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 17):మహనీయుల ఆశయాలు కలలు సాకారం చేసినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్లో మాజీ కార్పొరేటర్ మదారి సురేఖ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల విగ్రహ స్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి నియోజకవర్గం శాసనసభ్యురాలు పీ.సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... సమాజంలో మహనీయుల సేవలను స్మరించుకోవడం వారి స్ఫూర్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో సమానత్వం విద్య సామాజిక న్యాయం వంటి విలువలు ప్రోత్సహించేందుకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు భారీగా హాజరైన పార్టీ కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి అభిమానులు యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి...

**● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**● ప్రజావాణికి 98 ఫిర్యాదులు**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17)ఃప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావే శము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 98 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు.ఆన్‌లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించా రు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్లు.

## కన్నులపండువగా మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17)ః హరహర మహదేవా శంభో శంకరా అంటూ కొనగట్టు శివాలయ క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. 2వ రోజు సోమవారం పునఃపూజ, రుద్రాభిషే కం, సహస్ర బిల్వార్చన, అమ్మవారికి సహస్ర పుష్పార్చన, రుద్రహోమం, పూర్ణహుతి, మంగళహారతులు, అన్నప్రసాదం, భజన కార్యక్రమాలు నిర్వహిం చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దంపతులు హోమ కార్యక్రమాలు నిర్వహి ంచి మొక్కులు తీర్చుకున్నారు. పూజారి సురేష్ ఆధ్వర్యంలో శివలింగానికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివనామస్మ రణతో మార్మోగింది. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ సున్నపు వసంతం, భక్తులు తదితరులు ఉన్నారు.

# చెట్లు నరికిన వ్యక్తికి జరిమాన

**● చెట్లు నరికిన వ్యక్తికి జరిమాన విధించిన అటవీశాఖ అధికారులు ● సంఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారిణి శ్రీవాణి**

సూర్య ఎఫెక్ట్

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) : అడవుల రక్షణకు ప్రభుత్వం పని చేస్తుంటే... అక్రమార్కులకు ఫారెస్ట్ అధికారులు వత్తాసు అనే పేరుతో కథనం ఆదివారం ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. పై కథనానికి అటవీ శాఖ రేంజ్ అధికారి లక్ష్మణ్ నాయక్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం మండలంలోని మైసిరెడ్డిపల్లి గ్రామంలో కట్ట మైసమ్మ అమ్మవారి చెట్లను నరికిన స్థలాన్ని పరిశీలించి సదరు చెట్లను నరికిన వ్యక్తులపై రూ.12 వేల జరిమానా విధించినట్లు అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారిణి శ్రీవాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడ్చల్ అటవీ శాఖ పరిధిలో చెట్లను నరికే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని వెంటనే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మైసిరెడ్డిపల్లి గ్రామంలో చెట్లు నరికిన స్థలంలో వివరాలు సేకరిస్తున్న అడవి శాఖ డిప్యూటీ రేంజ్ అధికారిణి శ్రీవాణి

## శివాజీ విగ్రహా ఆవిష్కరణకు భారీగా తరలిరావాలి

**● నిర్వాహకమిటీ సభ్యులు**



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17): చత్రపతి విగ్రహావిష్కరణకు మహోత్సవానికి భారీగా తరలివచ్చి విజయవతం చేయాలని నిర్వహణ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. సోమవారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. కందుకూరు మండలం బేగంపేట్‌లో ఈ నెల 19 బుధవారం రోజు సాయంత్రం 4 గంటలకు శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిం చడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రధానవక్త రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ తెలంగాణ సేవా ప్రముఖ్ శివశకర్ పాల్గొని ప్రసంగించనున్నారని తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, చరిత్రపై ప్రవచనాలు ఈవేడుకలకు ప్రధాన ఆకర్షన నిలువనున్నాయన్నారు. శివాజీ మహరాజ్ వీరగాథలను స్మరించుకుంటు యువత, యువజన సంఘం సభ్యులు, అభిమానులు, ప్రజాప్రతిథులు, మాజీ ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న కీసరగుట్ట



మహా మండపం గోపురానికి రంగులు వేస్తున్న చిత్రం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 16): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని కీసరగుట్టలో ఏర్పాట్లు పూర్తి వేగంగా సాగుతున్నాయి. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 1 వరకు జరగనున్న ఈ ఉత్సవాలకు సుమారు 6-7 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉంది. ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం, దేవాదాయ శాఖ ప్రత్యేక దృష్టి సారించాయి.ఇటీవల జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించగా, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని కీలక సూచనలు చేశారు.ఎర్పాట్లు వేగంగా... భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాలు:క్యూలైన్లు విస్తరణ...గతంలో 5 క్యూలైన్లు ఉండగా, ఈసారి 6 ఏర్పాటు.ఉచిత దర్శనం కోసం 3 ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయడంతో భక్తులకు త్వరితగతిన దర్శనం అవకాశం. ఆలయ అలంకరణ - వసతి...ప్రధాన ఆలయం, మహామండపం, రాజగోపురాలకు ప్రత్యేకంగా రంగులు వేస్తున్నారు.భక్తుల విశ్రాంతికి చలువ పందిళ్లు ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. విద్యుత్ - రహదారి అభివృద్ధి...రహదారుల వెంట చెట్ల కొమ్మలు తొలగింపు.ఆలయ పరిసరాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతు. ప్రసాదాల వంటశాలకు శాశ్వత షెడ్డు...ప్రతి ఏడాది తాత్కాలిక వంటశాలను ఏర్పాటు చేస్తుండగా, ఈసారి శాశ్వత షెడ్డు నిర్మాణం.లడ్డూ ప్రసాద తయారీలో సమర్థత పెంపు. రూ. 1.50 కోట్ల నిధుల కేటాయింపు...ప్రభుత్వం బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు కేటాయించినట్లు సమాచారం.ఆన్‌లైన్ దర్శనం - టిక్కెట్లు...భక్తులకు శీఘ్ర దర్శనం, అభిషేకం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో.ముందుగా బుక్ చేసుకుని సమయానికి స్వామి దర్శనం పొందే వీలుగా ఏర్పాట్లు.24 గంటల పారిశుద్ధ్యం - నీటి సరఫరా...మిషన్ భగీరథ ద్వారా తాగునీరు - ఇతర అవసరాల కోసం 24 గంటల నీటి సరఫరా.దేవాలయ ప్రాంగణం పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య సిబ్బందిని నియమించనున్న అధికారులు. భద్రత - వైద్య సేవలు...జాతరలో 1700-2000 మంది పోలీసులు భద్రతా ఏర్పాట్లు.వైద్య సేవల కోసం 24 గంటలు అంబులెన్స్ - అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో. వాహనాల పార్కింగ్ - ట్రాన్స్‌పోర్ట్...ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో వాహనాల పార్కింగ్ - బారికేడింగ్ ఏర్పాట్లు.వివిధ ప్రాంతాల నుంచి భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ద్వారా 400-800 ప్రత్యేక బస్సులు.తామర కొలనులో భద్రతా ఏర్పాట్లు..భక్తుల భద్రత నిమిత్తం గజ ఈతగాళ్లను మత్స్యశాఖ అధికారులు ఏర్పాటు చేయనున్నారు. సైన్ బోర్డులు - ఉచిత ఆటోలు...వయోవృద్ధులు, దివ్యాంగులకు వై జంక్షన్ నుంచి దేవాలయం వరకు ఉచిత ఆటోలు - షటిల్ బస్సులు.భక్తుల సౌలభ్యం కోసం సైన్ బోర్డుల ఏర్పాట్లు.ఈనెల 20లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం:చైర్మన్ నారాయణ శర్మ:ఫిబ్రవరి 20లోగా అన్ని ఏర్పాట్లు పూర్తవుతాయి అని ఆలయ చైర్మన్ తాటకం నారాయణ శర్మ తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.



ఆలయ చైర్మన్
నారాయణ శర్మ

# బంగారు తెలంగాణ నిర్మాత బాపు
# కెసిఆర్ మళ్ళీ రావాలని కోరుకుంటున్న ప్రజలు



జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం.

బంటారం మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): బంట్వారం మండల కేంద్రంలో ఘనంగా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు.అనంతరం ప్రయాణికు లకు పండ్లు పంపిణి.మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్.బంట్వారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బస్టాండ్ లోని ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అల్లాపూరం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల పెద్ద కొడుకు లాంటి కేసీఆర్ కాదనుకొని తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని, కష్టం తెలియకుండా రైతులకు అన్ని తానే చూసుకున్న కెసిఆర్ లేకపోవడంతొ రైతాంగం తో పాటు అన్ని రంగాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మళ్లీ కెసిఆర్ తిరిగి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు, వికారాబాద్ నియోజకవర్గంలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సార్ గారి నాయకత్వంలో మళ్లీ పూర్వ వైభవం రాబోతుందని, ప్రజా సమస్యల పైన గొంతెత్తి గర్జిస్తూ... ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిలబడతారన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు మబ్బు రాజు, శ్రీనివాస్, మాజీ సర్పంచులు రవి, రొంపల్లి మాజీ సర్పంచ్ కుర్వ వీరప్ప .మాజీ వార్డు మెంబెర్ అశోక్, యువనాయకులు చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, సయ్యద్ ఫెరోజ్. శాంత్ కుమార్, లాజర్, షబ్బీర్, భీమ్ కుమార్, నర్సిములు, అశోక్, రాంచెంద్రీ, నరేష్, నగేష్, ప్రకాష్, అంజి, బల్వంత్, ప్రవీణ్, ప్రభు కుమార్, ఏలీయా, రాంరెడ్డి, రియాజోద్దీన్, ఖదీర్ పాషా, సయ్యద్ బాబా, మౌలానా, సుదర్శన్, నాగయ్య, మల్లేష్, వెంకటేశం, నజీర్, డప్పు రాజు, ప్రేమ్, ప్రదీప్, సునీల్, చేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో'స్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో
# స్వామి గౌడ్ ప్యానెల్ అపూర్వ విజయం

● టీఎన్జీవో'స్ రాష్ట్ర అధ్యక్షుడిని
మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): తెలంగాణ ఎన్జీవో'స్ మ్యూచువల్ ఎయిడెడ్ కో- ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికల్లో కే. స్వామి గౌడ్ ప్యానెల్ అపూర్వ విజయాన్ని సాధించిన సందర్భంగా, టీఎన్జీవో'స్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా టీఎన్జీవో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉద్యోగుల జేఏసి చైర్మెన్ బి. రవి ప్రకాష్, అసోసియేట్ అధ్యక్షుడు శామ్యూల్ పాల్, కార్యదర్శి బి. భారత్ కుమార్, కోశాధికారి శేష సాయి గిరికాంత్, టీఎన్జీవో'స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, టీఎన్జీవో'స్ సెంట్రల్ యూనియన్ ఈసి సభ్యుడు పలుభాయి ఈశ్వర్, సీనియర్ నాయకుడు ప్రభాకర్ తదితరులు పాల్గొని విజేతలను సన్మానించారు.

**అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని నాయకుల ధీమా:**

ఈ సందర్భంగా నాయకులు టీఎన్జీవో సమాఖ్య అభివృద్ధికి మద్దతుగా అందరూ కలిసి పనిచేయాలని, ఎన్నికల్లో గెలిచిన ప్రతినిధులు కొత్త బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని ఆకాంక్షించారు. సంస్థ సభ్యుల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని విజేతలు హామీ ఇచ్చారు.


స్వామి గౌడ్ కు అభినందనలు తెలుపుతున్న టీఎన్జీవో'స్ నాయకులు

# విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణి
## చేసిన కాంగ్రెస్ నాయకులు కోట్ల హన్మంతు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సుమారు 470 మంది విద్యార్థులకు మరికొన్ని రోజుల్లో ఎగ్జామ్స్ వస్తున్నడంతో విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని రానున్న ఎగ్జామ్స్ లో మంచి ఫలితాలు సాధించి విద్యార్థి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోట్ల హన్మంతు మాజీ ఎంపీటీసీ మంజుల దస్తప్ప. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓలిగిరి మైపాల్ మాజీ ఉప్ప సర్పంచ్ సరోజ కృష్ణ. హెచ్ఎం శ్రీహరి రెడ్డి ఉపాధ్యాయులు ఉషన్న సాయిలు గౌడ్. మలే అంజి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



చౌడాపూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): చౌడాపూర్ మండల కేంద్రంలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.జన్మదిన వేడుకలలో భాగంగా కేసీఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మరోసారి ప్రజలలోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల నరసింహులు,ఎర్కలి కృష్ణయ్య,మొగులపల్లి మొగులయ్య, శివకుమార్, కుండలి కృష్ణయ్య,తిరుపతయ్య,రాజు, గణేష్, సునీల్,నరేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

● మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్




చౌడాపూర్, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 17): చౌడాపూర్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కింద మంజూరైన 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను లింగంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... మారుమూల గ్రామాలైన పల్లెలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నరసింహ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్,టి ఆర్ ఆర్ యువసేన అధ్యక్షులు శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతిలాల్, మేకల రాములు,భైనమోని యాదయ్య,మేకల నరసింహులు, యాదయ్య,గాంగ్య నాయక్,లింగం తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేద ప్రజలకు కూడు గుడ్డ నీడ అందించడమే ఉప్పల ట్రస్ట్ లక్ష్యం

## – ఉప్పల ట్రస్ట్ సేవలు అభినందనీయం – పేద ప్రజలకు సేవ చేయడం దేవుడిచ్చిన వరం







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)కల్వకుర్తి నియోజకవర్గం లో నిరుపేదలకు కూడు గుడ్డ నీడ అందించడమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చెప్పారు. సోమవారం ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామంలో ఉప్పల ట్రస్టు ద్వారా నిర్మించిన నిరుపేద కుటుంబానికి చెందిన బొడ్డుపల్లి జంగమ్మ ఇంటిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజు లతో కలిసి గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ. పేద ప్రజలకు సేవ చేయడం దేవుడిచ్చిన వరమని, నిరుపేదలకు సేవలు అందించేందుకు పదేళ్ల క్రితం ట్రస్ట్ ను స్థాపించి నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు వెచ్చించి సేవలు అందించినట్లు ఆయన వివరించారు. ట్రస్టు ద్వారా ఇప్పటికే రెండు వేల ఇళ్లను నిర్మించామని, మరో 1500 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. అనాథ పిల్లలు 8,000 మందికి ట్రస్టు ద్వారా విద్యాభ్యాసం చేయించామని, ఈ సంవత్సరం 540 మంది విద్యార్థులకువిద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు, పేదరికంతో విద్యకు దూరం కావద్దన్న లక్ష్యంతో తలకొండపల్లి ఎక్స్ రోడ్డులో నాలుగున్నర కోట్లు రూపాయలు వెచ్చించి 350 మంది విద్యార్థులకు విద్యను అందించేందుకు జూనియర్ ఆశ్రమ కళాశాలను నిర్మిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువు కు చేయూతనందించేందుకు ట్రస్టు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్ గువ్వల బాలరాజ్ అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల, మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అర్జున్ రావు, శంకర్, రవీందర్, శ్రీను నాయక్, వెంకటయ్య, రమేష్ నాయక్, సంజీవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం సాధించిన ధీరుడు కేసీఆర్

## –దేశమోళ్ల ఆంజనేయులు –చేవెళ్లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు –చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ





చేవెళ్ల, మేజర్న్యూస్(ఫిబ్రవరి 17)ః ప్రాణాలను పణ్ణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో శంకర్పల్లి చౌరస్తాలో తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కార్యకర్తలకు కేక్ తినిపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ సాధనకు తన ప్రాణాలను సైతం లేకచేయకుండా పోరాడి ప్రత్యేక రాష్ట్రం సాధించారని తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ః 1 రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకుని రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వేడుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలంతా వ్యతిరేకంగా ఉన్నారని, కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే తమ బతుకులు బాగున్నాయని తెలంగాణ ప్రజలంతా అంటున్నారన్నారు. మళ్లి కేసీఆరే సీఎం కావాలని ప్రజలంతా కోరకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రిలోని చిన్నారులకు యువనాయకులు విఘ్నేశ్గౌడ్ రూ.1000, రోగులకు రూ.500 చొప్పున అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్రాజ్, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, మాజీ డైరెక్టర్లు అబ్దుల్ గని, క్రిష్ణ,గోనె కరుణాకర్రెడ్డి, వెంకటేష్ముదిరాజ్, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, బీఆర్ఎస్వీ నియోజకవర్గం అధ్యక్షులు అత్తెల్లి రాఘవేందర్రెడ్డి, ఆసుపత్రి సూపరిండెంట్ రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచులు ఎన్ను జంగారెడ్డి, ప్రభాకర్రెడ్డి, ఊరడి నర్సింలు, భానుతేజ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు జైపాల్రెడ్డి, మహేందర్, విఘ్నేశ్గౌడ్, శంకరయ్య, శేరి రాజు, మాధవ్రెడ్డి, దండు సత్తి, శేఖర్ తదితరులు ఉన్నారు.

# అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



## ★ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మొక్కలు నాటిన ఎ.కామేశ్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 17): భారత రాష్ట్ర సమితి నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడలోని స్వాగత్ గ్రాండ్ చౌరస్తాలో కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పలు ప్రదేశాల్లో మొక్కలు నాటి చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి కెసిఆర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, మాధురి రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎన్ని రజాక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూమేష్ గౌడ్, శీను నాయక్, మహిళా అధ్యక్షురాలు జబల్పూర్ సునీత బాలరాజ్, విజయలక్ష్మి, నాయకులు గోపి యాదవ్, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు..








మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః తెలంగాణ జాతి మొత్తం ప్రజలను జాగృతం చేసిన జననేత, దేశంలోనే తెలంగాణని మొదటి స్థానంలో నిలిపిన ప్రధాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు జన్మదినం సందర్భంగా మణికొండ మున్సిపల్ లోని మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆద్వర్యంలో మున్సిపల్లోని పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10లో శివాలయంఓ పూజలు నిర్వహించి, పైప్లైన్రోడ్లో రేణుకా ఎల్లమ్మ గుడి దగ్గరలో టపాకాయలు పెల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, కుంభగళ్ల ధన్రాజ్, గుట్టమీది నరేంద ర్, పట్లోళ్ల రూపారెడ్డి, అందె లక్ష్మణ్రావు, ఉపేందర్నాథ్రెడ్డి, గొరుకంటి విఠల్, ఏర్పుల కుమార్, సంఘం శ్రీకాంత్, బుద్దొలు బాబు, రాఘవేందర్, మాల్యాద్రి నాయుడు, రాజేంద్రప్రసాద్, రామసుబ్బారెడ్డి, భాను చందర్, షేక్ ఆరిఫ్, సందీప్, దిలీప్, యాలల కిరణ్ శ్రీబాబు, సుమనళిని, బొడ్డు శ్రీధర్, జై, మహేష్, రాజు, జైరమేష్, మంజు, రవిసాగర్, రేఖ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



మహేశ్వరం,మేజర్న్యూస్(ఫిబ్రవరి17): మహేశ్వరం మండలంతో పాటు తుక్కుగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి కె చంద్ర శేఖర్రావు జన్మదిన సందర్భంగా కేక్ కట్చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు.అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులుఎ రాజు నాయక్, హన్మగళ్ల చంద్రయ్య, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్,ఎం నవీన్, పాండు యాదవ్, వెంకటేశ్వర్రెడ్డి తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు జె లక్ష్మయ్యయాదవ్,రవినాయక్, సప్పిడి రాజు ముదిరాజ్,సురేష్, యాదగిరి, శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు టీచర్‌లు వచ్చేశారు...

● సోమవారం మండలంలో రిపోర్టు చేశారు... బడులకు జైనింగ్ అయ్యారు ● పెద్దేముల్ మండలంలో 21 ఖాళీలకు ... ఏడుగురు టీచర్‌లు రావడం ● ఎంఈఓ నర్సింగ్‌రావు

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17)ః
2008 సంవత్సరం డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం కాంట్రాక్టు పద్ధతిలో టీచర్ పోస్టింగ్ ఇవ్వడంతో సోమవారం పెద్దేముల్ మండలంలో కాంట్రాక్టు టీచర్‌లు కెటాయించిన పాఠశాలలకు జైనింగ్ అయ్యారు. ఉదయం మండల వనరుల కేంద్రంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రొసింగ్ ఆడర్‌లను మండల ఎంఈఓ నర్సింగ్ రావుకు అప్పగించి, ఎంఈఓ నుండి జైనింగ్ ఆడర్‌ను తీసుకున్నారు. దీంతో సోమవారం నుండి కాంట్రాక్ట్ ఉపాధ్యాయలుగా కొలవు దీరినట్లు అధికా రులు తెలియచేశారు.ముందుగా మండల వనరుల కేంద్రంలో కాంట్రాక్ట్ అభ్యర్థుల సర్టిఫికెట్లు సైతం ఎంఈఓ నర్సింగ్‌రావు వెరిఫికేషన్ చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డంకులు ఉన్నాయని కొంత కాలయాపన చేయడంతో మరోసారి హై కోర్టు జోక్యం చేసుకుంది.ఎన్నికల కోడ్ ఎలాంటి అడ్డంకాదని చెప్పడంతో విద్యాశాఖ పోస్టింగ్ పక్రీయను ప్రారంభం చేసింది.దీంతో మండలంలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉన్న ఖాళీలన్ని భక్తి కానున్నాయి. పెద్దేముల్ మండలంలో 21 పోస్టులు ఖాళీగ ఉండగా ప్రభుత్వం ఏడుగురు కాంట్రాక్టు టీచర్‌లను ప్రభుత్వం నియిమించారని ఎంఈఓ నర్సింగ్‌రావు తెలియచేశారు.



పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలల్లో మెత్తం 4300 మంది విద్యార్థులు విధ్యా భోదనలు చేస్తున్నట్లు తెలియచేశారు.

★ కేటాయించిన పాఠశాలలు ఇవే...

పెద్దేముల్ మండలానికి ప్రభుత్వం ఏడుగురు కాంట్రాక్టు కొత్త ఉపాద్యాయులను నియమించింది. వారికి కేటాయించిన పాఠశాలలు ఇలా ఉన్నాయి. అడ్కిచెర్ల (ఎంపీపీఎస్), జైరాంతండా (తట్టెపల్లి)ఎంపీపీఎస్, ఇందూరు జైరాంతండా (ఎంపీపీఎస్) నర్సపూర్(ఎంపీపీఎస్), తట్టెపల్లి హరిజన వాడ(ఎంపీపీఎస్) , రుక్మాపూర్ (ఎంపీ యుపీఎస్) పాఠశాలలకు ప్రభుత్వం కేటాయించినట్లు అధికారులు తెలియచేశారు.కాగ సోమవారం ంఆర్‌సీ కార్యాలయంలో ప్రొసిడింగ్ ఆడర్‌ను అందచేసి, ఎంఈఓ నుండి జైనింగ్ ఆడర్ తీసుకోని పాఠశాలలకు కాంట్రాక్టు ఉపాధ్యాయులు వెల్లి పోయారు.

# బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవ...

కోటపల్లి,వేంజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): వికారాబాద్ నియోజకవర్గం లోని మోత్కుపల్లి, మైలార్ దేవరాంపల్లి పరిసర ప్రాంతాలైన ఫీలారం, ధర్మపురం, కంకణాలపల్లి, నరసాపురం, బార్వాద్, కరీంపూర్, జిన్నారం, బీరెల్లి తదితర గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సమస్యలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు



బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాన్ని అందిస్తున్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.

ఎదుర్కొంటున్నా రని గత మూడు రోజుల క్రితం బీటీ రోడ్డు శంకుస్థాపన కార్య క్రమానికి వచ్చిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి జిన్నారం గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో లు ( వినియోగదారులు) వినతి పత్రాన్ని సమర్పించారు. ఇందుకు స్పందించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సోమవారం ఉదయం హైదరాబాద్ టెలికాం డిజిఎం ప్లానింగ్ అశోక్, డీజీఎం రామానందం తో తెలంగాణ సర్కిల్ సిజిఎం రత్నకుమార్ కు రాసిన లేఖతో సమావేశమై అందించారు. ఈ చర్చలో భాగంగా అపస్కృతంగా మోత్కుపల్లి గ్రామంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ నెట్వర్క్ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు మరమ్మత్తులు చేపట్టి పునరుద్ధరించాల ని కోరారు. అలాగే మైలార్ దేవరంపల్లి చుట్టుపక్కల గ్రామాలకు బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ తో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాన్ని గుర్తు చేశారు. ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు నెట్వర్క్ నుండి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ను అనుసంధానం చేసి యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి వారితో చర్చించారు. మైలారం దేవరంపల్లి గ్రామంలో నూతన బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేస్తే వినియోగదారులకు ఇబ్బందులు తొలగిపోతాయని సూచించారు. ఇందుకు స్పందించిన బిఎస్ఎన్ఎల్ అధికారులు బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు సమస్యలు లేకుండా అవసరమున్న చోట్ల మరమ్మత్తులు, కావలసిన చోట్ల టవర్లు ఏర్పాటు చేస్తామన్నారు. బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సమస్యల విషయంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవ చూపిన విషయంపై సంబంధిత వినియోగదారులు, ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణిలో ప్రతి ఒక్కరు పాల్గోనాలి

● ఎంపీఓ రతన్‌సింగ్




పెద్దేముల్ ప్రజా వాణిలో పాల్గోన్న అధికారులు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17)ః
సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ప్రజా వాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి పాల్గోనాలని మండల ఎంపీఓ రతన్‌సింగ్ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణిలో మండల పరిషత్, విద్యుత్, అంగన్‌వాడీ, ఉపాధి హమి,పంచాయతి రాజ్ ఏఈతో పాటు తదితరులు పాల్గోన్నారు.ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగు ప్రజా వాణి కార్యక్రమంకు అందరు తప్పకుండా సమయపాలనతో పాటు హజరుకావాలన్నారు. ముఖ్యంగా అన్ని శాఖల అధికారులు తప్పకుండా హజరయ్యోల చుడాలని పలువురు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రతన్‌సింగ్ , ఉపాధి హమి పీఓ నర్సిములు, అంగన్‌వాడీ సుప్రవైజర్ సునిత, విద్యుత్ లైన్ ఇన్స్‌పెక్టర్ మోహన్ , పంచాయతి రాజ్ ఏఈ పావన్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.కాగ ఒక్క ఆర్జీ కూడ రాలేదని పలువురు తెలియచేశారు.

## ప్రతి ఒక్కరిలో దైవ చింతన కలిగి ఉండాలి...

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ఃప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. సోవ ంవారం కుల్కచర్ల మండల పరిధిలోని చాపల గూడెం గ్రామంలో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్ లింగ మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ , చాపల గూడెం గ్రామ బిజెపి అధ్యక్షులు కుమ్మరి గోపాల్, గండి సిద్దయ్య, గండి గోపాల్, కొండ ఆంజనేయులు, పేర్కంపల్లి బాలయ్య, కుమ్మరి బాలరాజ్, గండి శ్రీను, గాదె శీను, నీరటి అంజయ్య, కోమటి సత్యం, బురకొండ అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు

## మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి...

● మాజీ కార్పొరేటర్ శారదా ఈశ్వర్ రెడ్డి

● ఘనంగా మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

మేడిపల్లి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17)ః మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి ప్రజా నాయకుడని పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సుధీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని పీర్జాదిగూడ 3 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవకై పరితపించే గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, ముత్యం రెడ్డి,వేంకటేశ్వర్ రావు అశోక్ రెడ్డి, ముత్యం రెడ్డి, జంగారెడ్డి,త్యాడం భాస్కర్, మహేందర్ రెడ్డి, చంద్రసేనా రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

## కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి సేవ చేసే భాగ్యం కల్గింది...

● కీసర ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్



మేడిపల్లి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17)ఃకీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నియామకంతో భగవంతుని సేవ చేసే భాగ్యం కల్గిందని నూతన డైరెక్టర్ పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్ అన్నారు.ఈ మేరకు సోమవారం శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి అనంతరం స్వామి వారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ... పరమశివుని దైవానుగ్రహం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని, దేవదేవుని సేవా చేసే భాగ్యంతో నా జన్మ ధన్యమైందని సంతోషం వ్యక్తం చేశారు.నియమాకానికి సహకరించిన మేడ్చెల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర జంగయ్య యాదవ్, మాజీ మేయర్ అమర్ సింగ్, డిప్యుటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ కి పెద్దలకు నాయకులకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కీసర గుట్ట ట్రస్ట్ చైర్మన్ నారాయణ శర్మ,పీర్జాదిగూడ మాజీ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి,కొంపల్లి వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గోన్నారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17): మాడ్గుల మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ తొలిముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని నూతన గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట మాడ్గుల- మాల్ ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, మాజీ వైస్ ఎంపిపి శంకర్‌నాయక్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు గౌని లాలయ్యగౌడ్, మండలపార్టీ ఉపాధ్యక్షులు, విజయడైరీ మాజీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్, మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, ఇర్విన్ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, ఆర్కపల్లి



సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ అనుబంధ కమిటిల శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా కేసీఆర్ జన్మదిన కేక్ కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీగావించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గ్యార వెంకటయ్య, తోలు జంగయ్య, సత్తారి వెంకటయ్యగౌడ్, పబ్బు యాదయ్యగౌడ్, బండారు బ్రహ్మంగౌడ్, గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి, కొప్పుల వెంకటయ్యగౌడ్, అనిల్‌జీ, పబ్బు శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో కుసుమా మాధురి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) వేసవికాలం ప్రారంభమైన దృష్ట్యా గ్రామాలలో చేపట్టే జాతీయ ఉపాధి హామీ పథకం పనులను కూలీల సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కుసుమ మాధురి కోరారు. సోమవారం ఆమె మండలంలోని మేడిగడ్డ తండాలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు 266 పనులు మంజూరు అయినట్లు వివరించారు. మంజూరైన పనుల ద్వారా గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పనులకు విచ్చేసే కూలీలకు మంచినీటి వసతి, నర్సరీలలో మొక్కలను కాపాడేందుకు స్లేట్ నెట్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కూలీలు పనుల్లో పాల్గొని గ్రామ సంపద అయిన ఉపాధి పనులలో భాగస్వాములై, నర్సరీలను కాపాడాలని కోరారు. ఫోటో 17 ఏ ఎం జి ఎల్ మేడిగడ్డలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో కుసుమ మాధురి.

# కెసిఆర్ జన్మదినం ... తెలంగాణకు దుర్దినం

**తొలగించిన 26 బీసీ కులాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆరోపణ**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణలోని బీసీ జాబితా నుండి 26 కులాలను తొలగించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమ కుటుంబాలకు తీరని ద్రోహం చేశాడని తొలగించబడిన 26 బీసీ కులాల పోరట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల రామకృాఎష్ణ ఆవేదన చెందారు. కెసిఆర్ జన్మదిన తెలంగాణకు దుర్దినంగా మారిందని అన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆళ్ల రామకృాఎష్ణ ఇతర బీసీ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం విడిపోతే బీసీలు ఓసీలు అవుతారా అని ప్రశ్నించారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి కి, బీసీ ల పట్ల కనీస అవగాహన లేకపోవడం దురదృాఎష్టకరమన్నారు. ప్రాజెక్టుల పేరుట లక్షల కోట్లు దోచుకొని రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల్లో ముంచిన మేధావి అని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తెలంగాణ ప్రజలు నమ్మే అవకాశం లేదని అన్నారు. దేశంలో కుల గణనను వ్యతిరేకిస్తున్న బిజెపిలో చేరుద్దని పిలువునిచ్చారు. బిసి , పార్లమెంటు సభ్యుడైన ఈటెల కుల గణన కు చట్టబద్ధత లేదని విమర్శించడం తనకు తగదని హితోపదేశం చేశాడు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా తొలగించిన 26 కులాలను బీసీ జాబితాలో చేర్చుతామన్న కాంగ్రెస్ కు తామంతా రుణపడి ఉంటామని అన్నారు. ప్రజారంజక కాంగ్రెస్ ప్రభుత్వానికి విపక్ష పార్టీలు సహకరించాలి తప్ప ప్రజలను రెచ్చగొట్టడం తగదని అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు తమ రెండు నాలుకల ధోరణిని మార్చుకోకుంటే ప్రజల చేతిలో భంగపాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా కెసిఆర్ ప్రభుత్వ అవినీతిని ప్లకార్డులపై ప్రదర్శిస్తూ తమ నిరసనను తెలిపారు. సమావేశంలో బీసీ నాయకులు కంద్రింగుల కృాఎష్ణ ప్రసాద్, మల్లుల చంద్రశేఖర్, బొందరి రమణమూర్తి, భాస్కర్ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో దొంగిలించిన వ్యక్తి అరెస్ట్- రిమాండ్‌కు తరలింపు




కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17): కందుకూరు మండలానికి చెందిన సదానంద గౌడ్ అనే వ్యక్తి తన ఆటోలో ఈనెల9న కడ్తాల్ మండల కేంద్రంలోని అగస్త్య ఆసుపత్రికి ప్యాసింజర్‌ను తీసుకువచ్చి చికిత్స కొరకు ఆసుపత్రి లోపలికి వెళ్ళి తిరిగి వచ్చేసరికి ఆటోను గుర్తుతెలియని దొంగలు అపహరించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సి.ఐ శివప్రసాద్ నేతృత్వంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కడ్తాల్ పోలీసులు సాంకేతిక ఆధారాలతో సోమవారం సదరు ఆటోను దొంగిలించిన నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం, కోమటికుంటకు చెందిన నాగశేషు అనే వ్యక్తిని తలకొండపల్లి చౌరాస్తాలో అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ప్రాథమిక విచారణ అనంతరం అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ వెల్లడించారు. ఆటోను దొంగిలించిన వ్యక్తి అరెస్ట్ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన క్రైమ్ టీం పోలీసులు రాజశేఖర్, రామకోటిలను సి.ఐ శివప్రసాద్ అభినందించారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఆమనగల్లు బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకు ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజ్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ లు కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సృష్టికర్త, అభివృద్ధి ప్రదాత, కారణజన్ముడు కెసిఆర్ అని కొనియాడారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందినదని వారు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సయ్యద్ ఖలీల్, అర్జున్ రావు, నిరంజన్ గౌడ్, కమటం వెంకటయ్య, గుత్తి బాలస్వామి, నాగిళ్ల జగన్, భీమయ్య, అబ్బు, శివ, వెంకటేష్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు డిఎస్ఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: టిపిసిసి సెక్రెటరీ డిఎస్ఆర్ దాడిగ సందీప్ పుట్టిన రోజు సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త నాగులూరి సాయిబాబా సందీప్‌కు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నందనవనంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ నందనవనం లక్ష్మీ హోటల్ వద్ద బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్య క్షుడు సత్యం చారి ఆధ్వ ర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడు కలను ఘనంగా జరువు కున్నారు. ఈ సందర్భంగా నందన వనం ప్రభుత్వ పాఠ శాలలో మొక్కలు నాటారు. అనంతరం పార్టీ కార్యకర్తల నడుమ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మనాయక్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో సమస్యలు పరిష్కరించాలని వినతి

కాప్రా,మేజర్ న్యూస్..డాక్టర్ ఎఎస్ రావునగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిహెచ్ ఎంసీ కాప్రా ఈఈ నాగేందర్ కు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,ఈసీఐఎల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటీవ్ హౌస్ కన్ స్ట్రక్షన్ సొసైటీ సెక్రటరీ సోమయ్యాచారి లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో నూతన భూగర్భ డ్రైనేజీ వ్యవస్త పైప్ లైన్,బిటి రోడ్ల నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజీజ్,లింగస్వామి తదితరులు పాల్గోన్నారు.

# జర్నలిస్టు యూనియన్ డైరీని ఎమ్మెల్యేకు అందజేత

కాప్రా,మేజర్ న్యూస్..టీయూడబ్ల్యూజే-ఐజేయూ జర్నలిస్టు యూనియన్ జిల్లా కమిటీ అధ్యర్యంలో రూపోందించిన నూతన సంవత్సర డైరీని సోమవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి యూనియన్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రామిరెడ్డి,రాష్ట్ర నాయకులు మల్కయ్య,జిల్లా నాయకులు కేసి మోహన్,పల్ల మహేందర్ రెడ్డి,చందమౌళి,శ్రీనివాస్ గౌడ్,కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్,ఉపాధ్యక్షులు ఎండీ అక్బర్,సీనియర్ అశోక్,సీర శివాజీ,బాలాజీ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి) :తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు షాబాద్ లో ఘనంగా నిర్వహించారు. షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో మిద్దెంగూడ గ్రామం లో రైతులతో,పార్టీ శ్రేణులతో కలిసి పంట పొలాల మధ్య కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.రైతును రాజుగా చూడాలంటే మళ్లీ కేసీఆరే రావాలని,బిఆర్ఎస్ హయాంలో రైతుకు ఏ లోటు లేకుండా చూసిన నాయకుడు కేసీఆర్ అని యువ నాయకుడు పట్నం అవినాష్ రెడ్డి తెలిపారు.షాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరు కలిసి మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు , శ్రీరామ్ రెడ్డి, షాబాద్ మాజీ సర్పంచ్ వెంకటేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జడల రాజేందర్ గౌడ్,చొక్కంపేట రామచంద్రయ్య, కమ్మరి శ్రీను, కుమ్మరి దర్శన్,గడ్డం అంజయ్య, వెంకటయ్య ముదిరాజ్, ఇమ్రాన్,శేఖర్ గౌడ్, రాజేందర్ రెడ్డి ముక్రం ఖాన్, రాజేందర్,నరేశ్, బాలయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

● పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడుర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పలు మండలాలకు చెందిన రైతులకు స్ప్రింకర్లలను పంపిణీ చేశారు. అనంతరం అగ్రికల్చర్ డైరీని ఆవిష్కరించి,ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం జరిగింది. మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి మన్నెగూడ పెద్ద ఉమ్మెంతాల్ గ్రామాలలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ధాన్యం నిలువచేసే గోదాములను ప్రారంభించడం జరిగింది. అంగడి చిట్టంపల్లి ఎన్కేపల్లి అనుబంధ గ్రామం చెంచుపల్లి మన్నెగూడ మిర్జాపూర్ ఉమ్మెంతాల్ గ్రామాలలో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం పదేళ్లలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఏడాదిలోనే చేసిందని వ్యాఖ్యానించారు. రైతులు సొసైటీ ఉద్యానవన సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అంచలంచలుగా అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నూతన రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ సత్తయ్య, ఏడిఏ లక్ష్మి కుమారి, తాసిల్దార్ భరత్, ఎంపీడీవో పాండు, తులసిరామ్, డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శిలు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, షకీల్ రెడ్డి, సంఘం జేఏసీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, ముక్కంటి శ్రీనివాస్, హాజీం పటేల్, సొసైటీ వైస్ చైర్మన్ వీరేశం గౌడ్, సొసైటీ డైరెక్టర్లు సురేష్, రాము, జైపాల్ రెడ్డి, యువ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, వీరేశం సురేందర్, అబ్రహం, గోవర్ధన్, మండల మహిళా నాయకురాలు బాలమని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో
మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, నాయకులు

కొడంగల్, ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్): మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం కొడంగల్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకన్నారు. కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వాసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా 14 ఏళ్ల పోరాటంతో తెలంగాణను సాధించి రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, హరిత సేన జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, న్యాయవాది మధుసూదన్‌రెడ్డి, నర్మదా కిష్టప్ప, విష్ణువర్ధన్‌రెడ్డి, కోట్ల మహిపాల్, మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, యూత్ నాయకుడు నరేశ్‌గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ నెహ్రూ నాయక్, హరితసేన మండల అధ్యక్షుడు టి.మల్లేశ్, సలీం, రవీంద్రచారి, సముద్రమ్మ, సురేఖ భవనప్ప, హకీమ్, చంద్రశేఖర్‌రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కొడంగల్ మండలంలోని చిన్ననందిగామలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షుడు టి.మల్లేశ్, నాయకులు విజయ్‌కుమార్, సిద్దప్ప, సురేశ్, శ్రీనివాస్, భారతప్ప, చెన్నప్ప, గోవిందప్ప, ఆశప్ప, పెద్ద సాయప్ప, నర్సప్ప, అనంతప్ప, పకీరప్ప, అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప్ సింగారంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17) : మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు పోచారం మున్సిపాలిటీ పరిధి ప్రతాప్ సింగారంలోని తన నివాసంలో సోమవారం నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జరిగాయి. సుధీర్ రెడ్డికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రె రాజేష్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కీసర గుట్ట ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ సగ్గు అనిత శ్రీనివాస్ లతో పాటు అధికారులు, మేడ్చల్ నియోజవర్గం, ఉప్పల్ నియోజకర్గాల నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చి కేక్‌లు కట్ చేసి, శాలువాలతో, గజమాలలో సత్కరించి, నోట్ బుక్స్, పెన్నులు, తదితర వస్తువులు బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నివాసంలో ఏర్పాటు చేసిన రక్త ధాన శిభిరంలో ఎంఎస్ఆర్ యూత్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు రక్తధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలపుతున్న నాయకులు.

# నేడు పలు వాహనాలు వేలం పాట

● ఎక్సైజ్ సిఐ సహదేవుడు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17)ః నేడు టాటా మినీ లారీ, ఆటో ,స్పెండర్ మోటార్ సైకిల్ వాహనాలు వేలం స్క్రాప్ కు నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ సహదేవుడు తెలిపారు. మోమిన్ పేటలో ఎక్సైజ్ జిల్లా అధికారి ఆధ్వర్యంలో ఈ వేలం పాట స్క్రాప్‌కు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు

● విజేతల్ని అభినందించిన ప్రిన్సిపల్ రాములు



కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాల, కళాశాల (మలక్పేట్, చార్మినార్, నాంపల్లి) విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటారు. ఇటీవల న్యూఢిల్లీ, జమ్ము కాశ్మీర్, బీహార్, ఉత్తరాఖండ్‌లలో జరిగిన అండర్-14, 17, 19 విభాగాల రైఫిల్ షూటింగ్, ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొన్న ఈ విద్యార్థుల్లో నలుగురు ఇండియన్ ట్రయల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 21 నుంచి జరిగే ఈ పోటీల్లో వారు పోటీ పడతారని ప్రిన్సిపల్ రాములు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో విజేతల్ని ఘనంగా సన్మానించారు.

అండర్-19 రైఫిల్ షూటింగ్ (న్యూఢిల్లీ)

★ ఎం. మౌనిక, కె. సంధ్య, సరస్వతి, యామిని, అక్షిత, ప్రతిభరాణి, అక్షయ పోటీల్లో పాల్గొన్నారు.

★ వీరిలో మౌనిక, సంధ్య ఇండియన్ ట్రయల్స్‌కు ఎంపికయ్యారు.


అండర్-19 ఫెన్సింగ్ (బీహార్)

★ శశికళ, అంజలి, వర్షిణి, భువనేశ్వరి పోటీల్లో పోటీ పడ్డారు.

★ వీరిలో వర్షిణి, భువనేశ్వరి ఇండియన్ ట్రయల్ పోటీలకు ఎంపికయ్యారు.

ఈ విజయంతో విద్యార్థులు పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని, భవిష్యత్తులో మరిన్ని అగ్రస్థానాలు సాధించేందుకు విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తామని ప్రిన్సిపల్ రాములు పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమం




కీసర మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని రక్తదాన కార్యక్రమం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కీసర మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు చీర వినోద్ కురుమ, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగాం మహేంద్ర భూపతి పలువురు రక్త దానం చేశారు. రక్తదానంతో ఆపత్ కాలంలో ఓ కుటుంబంను ఆదుకున్న వారిమి అవుతామని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డిపై అబిమానంతో అభిమానులు పెద్దయెతున్న ఈ కార్యక్రమంలో పాల్గొనట్లు వారు తెలిపారు.

# పంచాయతీ రాజ్ ఏఈ చాణిక్య పర్యవేక్షణ లోపంతో నాసిరకంగా సీసీ రోడ్డు..?

- బురాన్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్డు వేసిన 3 నెలలకే పగులు వచ్చిన వైనం
- పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ వికారాబాద్ మండల ఏఈ చాణిక్యపై మండిపడుతున్న గ్రామస్తులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17)ః కేంద్ర ప్రభుత్వం... గ్రామాలలో సీసీ రోడ్డు పనులు చేసేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం (ఎన్‌ఆర్‌ఈజిఎస్) కింద నిధులను విడుదల చేసింది. ఈ నిధులతోవికారాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలలో సీసీ రోడ్డు పనులు చేపట్టారు. ఇందులో భాగంగా సుమారు 20 లక్షల నిధులతో మండల పరిధిలోని బురాన్‌పల్లి గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. ఈ రోడ్డు 410 మీటర్ల మంజూరు కాగా గ్రామం నుండి పరమేశ్వర గుడి దారిలో రోడ్డును వేశారు. కాని రోడ్డు వేసిన 3 నెలలకే పగుళ్లు రావడంతో గ్రామస్తులు ఆశ్యర్యానికి గురైనారు. రోడ్డు పూర్తిగా శిథిలావస్తకు చేరి రోడ్డుపై డస్ట్ పైకి తేలి దుమ్ము లేవడం గమనార్హం. ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్డు వేస్తే 10 సంవత్సరాలకుపైగా ఉండాల్సిన రోడ్డు 10 నెలలు కూడా ఉండకపోవడంతో గ్రాస్తులు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రోడ్డు వేసిన 410 మీటర్లకు గాను మొత్తం బీటలు పారడం దీంతో గ్రాస్తులు అదికారులపై మండిపడుతున్నారు. కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్‌లకు కక్కుర్తి పడి నాసిరకంగా వేసిన రోడ్డుకు కూడా బిల్లు ఇవ్వడం విడ్డూరకరం అని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుండి జీతాలు తీసుకునే అధికారులు కాసులకు అలవాటు పడి ప్రజా ధనాన్ని వృధా చేయడం హేయమైన చర్య అని మండిపడుతున్నారు. ఇలాంటి అధికారులపై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**పంచాయతీ రాజ్ ఏఈ చాణిక్య నిర్లక్ష్యం..!**

వికారాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధుల కింద వేసి సీసీ రోడ్డులు వేశారు. గ్రామాలలో వేసిన రోడ్డు దాదాపు నాసిరకంగా ఉన్నాయనే పలు గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. ముఖ్యంగా



సీసీ రోడ్డు వేసిన 3 నెలలకే పగుళ్లు...

బురాన్‌పల్లి గ్రామంలో వేసిన రోడ్డు పూర్తి నాసిరకంగా ఉండడంతో ఎక్కడ చూసినా ఇదే చర్య జరుగుతుంది. ఈ రోడ్డును చూస్తే అధికారుల పని తీరు ఎలా ఉందో అర్థం అవుతుంది. ప్రభుత్వ నిధులతో గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు అధికారుల పాత్ర ముఖ్యం. అభివృద్ధి పనులకు అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. పనులను నాణ్యతతో చేయించడంతో పాటు నిబంధనల ప్రకారం పనులు జరిపించేందుకు అధికారులు ముఖ్య పాత్ర పోషిస్తారు. కాని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ వికారాబాద్ మండల ఏఈ చానిక్య మాత్రం దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్లతో కుమ్మకై పనులు ఏ విధంగా చేసినా తమకు మాత్రం కమీషన్‌లు ఇస్తే చాలు అనే విధంగా తన వ్యవహారం ఉందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి ఉదాహరణనే బురాన్‌పల్లిలో వేసిన సీసీ రోడ్డు. వాస్తవానికి ఈ రోడ్డు నాసిరకంగా వేసిన విషయం అందరికి తెలిసిందే. కాని కమీషన్‌లకు కక్కుర్తి ఆ కాంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరు చేయడంతో ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికాల తీరు మార్చుకొని గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులను నాణ్యతతో జరిగేలా కృషి చేయాలని పలువురు పేర్కొంటున్నారు.

# మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి...

- దుగ్గాపూర్‌లో రూ.5లక్షల సీసీ రోడ్డును ప్రారంభం చేసిన
- కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17):తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతోనే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నాయని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల దుగ్గాపూర్ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మంజురైన రూ,5లక్షల సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ పెద్దేముల్ మండలానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వార రూ. 2కోట్ల 95లక్షల నిధులు మంజురయ్యాయని తెలియచేశారు. తాండూరు ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో విన్నవించి , వారికి సమస్యలు తెలియచేసి, తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, తాండూరు మండలాల అభివృద్ధి కి కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికే దక్కుతుంద న్నారు. ప్రతి పల్లెను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రతి గ్రామంలో లక్షల రుపాయలతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు.



పెద్దేముల్ మండల దుగ్గాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి.

గ్రామాలల్లో చేపడుతున్న పనులు సక్రమంగా క్యూరింగ్ ఉండేల చుడాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు ఆశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు అంతప్ప, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటప్ప, రాములు, వి. అంతప్ప, గోవిందుతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# మనసున్న మహనాయకుడు కేసీఆర్...

- మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్
- మంబాపూర్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో మాజీ సీఎం జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న బీఆర్ఎస్‌నాయకులు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 17):తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు గొప్ప మనసున్న మహనాయకుడని మంబాపూర్ మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల మంబాపూర్‌లోని చౌరస్తాలో మాజీ సీఎం చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రుక్మాపూర్, జనగాం, కొండాపూర్, రెగోండితో పాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గోని కేక్ కట్ చేసి బీఆర్ఎస్ పార్టీ జిందా బాద్ అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శ్రావన్‌కుమార్, చంద్రప్ప, నారాయణ, ముఖ్య నాయకులు ముజీప్, ముకుందురెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లెశం , ఆనంతయ్య, గౌస్, ఆరుణ్ రాజ్, నితిన్, శ్రీనివాస్, బోనయ్య, ఫయాలు,యువనాయులు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మల్లీ కేసీఆర్‌ప్రభుత్వం రాబోతుంద న్నారు. ఏడాది పాలనలోనే ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తప్ప ఏది లేదన్నారు. మల్లీ ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని గర్తు చేసుకుంటున్నారన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు...

- జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మొక్కలు నాటిన తాండూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి



కోటాబాసుపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17):బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు(కేసీఆర్) 71వ జన్మదిన వేడుకలను సోమవారం మండంలో ఘనంగా నిర్వహించారు.కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారం తాండూరు మండల పరిధిలోని కోటాబాస్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షులు సిరిగిరిపెట్ వీరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని వివిధ ప్రాతాలలో మొక్కలు నాటి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగార్జున, మాజీ ఎంపీటీసీ మొగులప్ప, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి సంఘం యువకుడుకు అంతర్జాతీయ పురస్కారం

- వాహన మరియు భీమ రంగంలో విశిష్ట సేవలు అందించినకు మలేషియాలో టాటా ఇన్సూరెన్స్ సంస్థ వారి పురస్కారం
- అభినందించిన బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరు రాజకుమార్, బీసీ సంఘం నాయకులు



తాండూరు మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 17)ః తాండూర్ ప్రాంతం చెందిన బీసీ సంఘం నాయకులు బసవరాజ్ (బస్సు) గత 20 సంవత్సరాల నుండి వాహనా మరియు భీమా రంగంలో రణిస్తూ పలు ఇన్సూరెన్స్ సంస్థల ద్వారా జాతీయ మరియు అంతర్జాతీయ పురస్కారం పొందుతున్నారు. అదేవిధంగా 15 నాడు జరిగిన టాటా ఊఐజి ఇన్సూరెన్స్ వారు నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ లో మలేషియాలో బీమా సేవలకు అనుగుణంగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ బిసి సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ మరియు పలువురు బీసీ నాయకులు బసవరాజ్ ను సన్మానించారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ మున్ముందు ఇలాంటి పురస్కారాలు మరెన్నో అందుకోవాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, బీసీ యువ నాయకులు రాము ముదిరాజ్, పరమేష్, పండు గౌడ్, గిరిజాపూర్ రమేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు .

# ఉద్దమర్రిలో జ్యువెలరీ షాప్ ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్



జువెల్లరీ షాపును ప్రారంభిస్తున్న వజ్రేష్ యాదవ్

శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః

మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో మునిగళ్ళ నరేందర్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీహరి ఈశ్వర జువెలరీ వర్క్ షాప్ ను టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలి అని సూచించారు. స్థానికంగా మాణిక్య కళాకారులను ప్రోత్సహిస్తూ, ఉత్తమమైన ఆభరణాలను అందించేందుకు ఈ షాప్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, నాయకులు నేమురి విష్ణు గౌడ్, తుంకి రమేష్, తుంకి బిక్షపతి, రామిడి శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో సంక్షేమ పథకాలు అందాలంటే కేసీఆర్ సారే రావాలి

● మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17)ః మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మళ్ళీ పల్లెల్లో సంక్షేమ పథకాలు అందాలంటే కేసీఆర్ సారే రావాలి మళ్ళీ కారే కావాలి అంటూ కేసీఆర్ ఫోటోకి పుష్పాభిషేకం చేస్తూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. మళ్ళీ రైతు రాజు కావాలంటే, మళ్ళీ తెలంగాణకు కేసీఆర్ ముఖ్య మంత్రి కావాలని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ప్రతి రంగంలో అభివృద్ధి జరిగిందని, కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాల ప్లకార్డులు ప్రదర్శిస్తూ జన్మదిన వేడుకలు జరిపినా తర్వాత కస్తూర్బా గాంధీ హాస్టల్లో విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి



చైర్మన్ సంతోష్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్ , మండల యూత్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, చంద్రమౌళి, పిఎసిఎస్ డైరెక్టర్ సుధాకర్ గౌడ్, యాత్రా గౌడ్, భీంశేన్, కే.మహేష్, చాన్, పోటరి మహేశ్, రహీమాత్ తుల్ల ఖాన్, సి.లక్ష్మణ్ ,బల్ రాజ్ నాయక్, చెక్కా విజయ్, సీతగారి లక్ష్మయ్య, శషిదర్ రెడ్డి వంశీకృష్ణ, రాజు, వెంకట్, సినియర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మండలంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో సోమవారం ఘనంగా నిర్వహించా రు. మేడ్చల్ మాజీ ఎంపీపీ అప్పమ్మ గారి పద్మారెడ్డి, గౌడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ అప్పమ్మగారి జగన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో మాజీ కార్మికశాఖ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ లు పాల్గొని మొక్కలు నాటిన అనంతరం కృషి హోం అనాథాశ్రమంలో పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణను అభివృద్ధిలో దేశంలో మొదటి స్థానంలో ఉంచారన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, గ్రీన్ ఇండియా పోగ్రాం జిల్లా అధ్యక్షుడు మెట్టు శ్రీకాంత్ రెడ్డి, రాజు యాదవ్, జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మల్లికార్జునుడు

● టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,17): మేడ్చల్ నియోజకవర్గంలోని నాగారం మున్సిపల్, కీసర మండలం పరిధిలోని కీసర గ్రామం, చీరాల గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున సమేత స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి ఆలయ కమిటీ ఆహ్వానంతో ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు హాజరై, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, “భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం మల్లికార్జున స్వామి కటాక్షంతో ప్రజలంతా సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను” అని అన్నారు.

ఈ మహోత్సవంలో బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ – మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఎంసి ఛైర్మన్, ఈగ శ్వేతా – మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు,

కోళ్ల కృష్ణ యాదవ్ – కీసర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,

ముప్పు శ్రీనివాస్ రెడ్డి – నాగారం మున్సిపాలిటీ అధ్యక్షుడు,



శ్రీనివాస్ గౌడ్ – సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,

రామిడి విజయ్ రెడ్డి – కీసర మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,

లక్ష్మణ్ శర్మ – కీసర గ్రామం మాజీ ఉపసర్పంచ్, ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు

జూపల్లి సాయిలు, జంగయ్య యాదవ్ (మాజీ ఎంపీటీసీ), ముద్దం వెంకటేష్ యాదవ్, దయానంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వైభవంగా సాగి, భక్తుల సందడితో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి.

# పోచారంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



మొక్కలు నాటి నీళ్ళు పోస్తున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 17) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ యాదాద్రీ పార్కు వద్ద సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మొక్కలు నాటి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు మున్సిపాలిటీ కార్మికులకు పండ్లు బ్రెడ్ ప్యాకేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నానవత్ రెడ్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు నర్రి కాశయ్య, అబ్బవతి నర్సింహా, ఆకిటీ బాల్‌రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మోటుపల్లి శ్రీనివాస్, సత్తిరెడ్డి, జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, మందడి నరేందర్ రెడ్డి, పయ్యావుల లక్ష్మి, పొలగోని రాజేష్ గౌడ్, కృష్ణ మూర్తి, చక్రపానీ, మెట్టు రాజు యాదవ్, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లవెల్లి మురళి ముదిరాజ్, పాషం లక్ష్మణ్ యాదవ్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, సంతోష్ నాయక్, శ్రీధర్ గౌడ్, కొమ్ముల ప్రశాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# బామ్మర్ది చేతిలో బావ హత్య

● వరుస హత్యలతో మేడ్చల్ ప్రజల భయాందోళన



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17) : మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంటల వ్యవధిలోనే రెండు హత్యలు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. 44వ జాతీయ రహదారిపై గుగులోత్ ఉమేష్ అనే వ్యక్తి హత్య జరిగిన గంటల వ్యవధిలోనే మరో హత్య జరగడంతో అసలు మేడ్చల్‌లో ఏం జరుగుతుంది అనే కోణంలో ప్రజలు ఆలోచిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటరమణ (30) అనే వ్యక్తి తన తల్లి, మేనమామ కొడుకుతో కలిసి మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని కిష్టాపూర్ రోడ్డులో గల రాఘవేంద్ర నగర్ కాలనీలోని ఓ ఇంట్లో అద్దెకు నివాసముంటున్నారు. గతంలో వెంకటరమణ పూజారిగా పనిచేసి ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. మద్యానికి బానిసైన వెంకటరమణ ఆదివారం రాత్రి మేనమామ కుమారుడైన 16 ఏళ్ల బాలుడితో గొడవ పెట్టుకున్నాడు. దీంతో బాలుడు పదునైన ఆయుధంతో మెడపై వేయడంతో అక్కడికక్కడే మరణించాడు. ఈ ఘటనకు సంబంధించి సోమవారం మధ్యాహ్నం 3.15 గంటలకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు.

# రోడ్డు పనులను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారుల బృందం...



తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 17): గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం ఎంత మెరుగ్గా ఉంటే అంత సులువుగా రవాణా సాగడంతో పాటు రైతులు పండించిన పంట ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు ప్రభుత్వం రోడ్డు పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసింది. అందులో భాగంగా తాండూరు మండల పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి వీరారెడ్డిపల్లి గ్రామం వరకు 54 లక్షల రూపాయలు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి సిరిగిరి పెట్ గ్రామంలోకి 39 లక్షల అరవై వేల రూపాయలు మంజూరు దానిలో భాగంగా కంకర సిమెంట్ తో రోడ్డు నిర్మాణం చేపట్టిన వాటిని సోమవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు పి డబ్ల్యూ డి డిప్యూటీ డిఈ సంతోష్ కుమార్, పంచాయతీరాజ్ డివిజన్ డిప్యూటీ ఈ ఈ నాగభూషణం పరిశీలించారు నాణ్యతను, యంత్రాలతో పరిశీలించారు. వీరితోపాటు క్వాలిటీ కంట్రోల్ ఏఈ ఎబినేజర్, పంచాయతీరాజ్ ఏఈ నందిని రెడ్డి పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ విధిగా పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి

● మరికల్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి

చౌడాపూర్, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 17)ః చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ విధిగా వారి యొక్క ఇంటి పన్నును సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలకు సూచించడం జరిగింది. గ్రామ ప్రజలు కట్టిన ఇంటి పన్నును గ్రామ అభివృద్ధిలో భాగంగా వీధిలైట్లకు గాని, అండర్ డ్రైనేజీ పనులకు గాని, మున్సిపాలిటీ సిబ్బంది జీతభత్యాలకు గాని ఉపయోగించడం జరుగుతుందని అన్నారు.

